


PRGI NO: TGTEL/25/A5314

అర్జున్ సమాచారం

www.arjunsamaachaaram.in

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : లింగం రాజయ్య

బ్యూరో చీఫ్ : గిరవెన రాకేష్




నల్లగొండ హైదరాబాద్ రంగారెడ్డి | epaper.arjun saamaacharam.com | మంగళవారం 21, జులై 2026 | సంపుటి :1 సంచిక : 197 | పేజీలు : 8 , వెల.2.00



వారి రాక కోసం

## ఎదురు చూస్తున్నాం: ఇరాన్ విదేశాంగ ప్రతినిధి

అమెరికా-ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు అంతకంతకూ పెరుగుతూనే ఉన్నాయి. ఇరాన్‌పై దాడుల్ని మరింత తీవ్రం చేస్తామని అగ్రరాజ్య అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల చేసిన వ్యాఖ్యలపై ఇరాన్ ఘాటుగా స్పందించింది. ఇరాన్ చమురు నిల్వలకు కీలక ప్రాంతమైన ఖార్గ్ ద్వీపాన్ని స్వాధీనం చేసుకునేందుకు అమెరికా చేసే ఏ సాహసానికైనా తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించింది.

### రూ.10వేలు చెల్లించి ఇందిరమ్మ

# ఇళ్లకు దరఖాస్తు చేసుకోవాలి

- ఆగస్టు 10వ తేదీ వరకు దరఖాస్తులు
- మీ సేవ, వాట్సాప్, వెబ్‌సైట్‌లో వీటికోసం దరఖాస్తు
- డ్రా పద్ధతిలో లబ్ధిదారుల ఎంపిక
- ప్లాట్లు పదేళ్ల పాటు అమ్మరాదు.. అద్దెకు ఇవ్వరాదు
- కుటుంబంలో ఒకరికి ఇళ్లకు దరఖాస్తు చేసుకునే అవకాశం
- ఇల్లు, స్థలం లేనివారికి తొలివిడతలో ప్రాధాన్యం
- లబ్ధిదారుల పేరిట స్థలం రిజిస్ట్రేషన్
- మంత్రులు పొంగులేటి, శ్రీధర్ బాబు, పొన్నం





క్యూర్ పరిధిలో ప్లాట్ల కోసం రేపటి నుంచి ఆగస్టు 10వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నామని తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వ్యాఖ్యానించారు. మీ సేవ, వాట్సాప్, వెబ్‌సైట్‌లో వీటికోసం దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. రూ.10వేల టోకెన్ చెల్లించి దరఖాస్తు చేసుకోవా లని తెలిపారు. డ్రా పద్ధతిలో లబ్ధిదారుల ఎంపిక ఉంటుందని స్పష్టం చేశారు. డ్రాలో ఇల్లు రానివారి డబ్బులు వెంటనే చెల్లిస్తామని వెల్లడించారు. ఆయా ప్లాట్లు పదేళ్ల పాటు అమ్మరాదని.. అద్దెకు ఇవ్వరాదని షరతును విధిస్తామని అన్నారు. కుటుంబంలో ఒకరికి ఇళ్లకు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు.

వార్త 2లో



ఫిఫా ఫైనల్ వేళ కలకలం..

## విమానాన్ని తరిమికొట్టిన ఎఫ్-16 ఫైటర్ జెట్లు

అమెరికాలోని న్యూజెర్సీ వేదికగా ఫిఫా ప్రపంచకప్ 026 ఫైనల్ జరిగిన సంగతి తెలిసిందే. అర్జెంటీనా, స్పెయిన్ మధ్య జరిగిన ఈ తుది పోరుకు యూఎస్ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హాజరయ్యారు. దీంతో ఆ రాష్ట్రంలోని బెడ్‌మిన్‌స్టర్, ఈస్ట్ రూథర్‌ఫర్డ్ ప్రాంతాల్లో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

పార్లమెంట్ సమావేశాలు

## సజావుగా సాగేలా చూడాలి: ప్రధాని మోదీ

పార్లమెంట్ సమావేశాలు సజావుగా సాగేలా చూడాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ వ్యాఖ్యానించారు. ఈ సమావేశాలు నిర్మాణాత్మకంగా జరుగుతాయని ఆశిస్తున్నానని పేర్కొన్నారు. గత నెల రోజులుగా దేశంలో అనేక పరిణామాలు జరిగాయని వెల్లడించారు. అంతరిక్ష ప్రస్థానంలో నవశకం ప్రారంభమైందని తెలిపారు.స్టార్టప్ కంపెనీ తయారు చేసిన విక్రమ్-1 రాకెట్ విజయవంతంగా నింగిలోకి దూసుకెళ్లిందని వివరించారు. ఈరోజు (సోమవారం) పార్లమెంట్ దగ్గర మీడియాతో ప్రధాని మాట్లాడారు.





ట్రైనీ ఐపీఎస్ ఉదయ్

## కృష్ణారెడ్డి ఆత్మహత్యాయత్నం.. పరిస్థితి విషమం

## గోద్రెజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభం..

రైతులకు మంత్రి తుమ్మల పిలుపు..



కొనిజర్ల మండలం అంజనాపురంలో నిర్మించిన గోద్రెజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభించారు. కాంప్లెక్స్ నిర్మించడం సంతోషంగా ఉందని మంత్రి తుమ్మల పేర్కొన్నారు.



కాక్రోజ్ జనతా పార్టీ అధ్యక్షుడు

## అభిజిత్ దీప్కే అరెస్ట్.. ఖండించిన పోలీసులు

కాక్రోజ్ జనతా పార్టీ (సీజేపీ) అధ్యక్షుడు అభిజిత్ దీప్కేను అరెస్ట్ చేశారంటూ వస్తున్న వార్తలను ఢిల్లీ పోలీసులు ఖండించారు. సోషల్ మీడియాలో ఫేక్ న్యూస్, అసత్య ప్రచారాలను నమ్మ వద్దని ప్రజలకు వారు స్పష్టం చేశారు. అభిజిత్ దీప్కే.. జంతర్ మంతర్ ధర్నా పాయింట్ వద్ద ఉన్నారని ఢిల్లీ పోలీసులు వివరించారు.

### పామాయిల్ ధర పెంపునకు మా

## ప్రభుత్వం కృషి చేస్తోంది: భట్టి విక్రమార్క



ఖమ్మం జిల్లా,

పామాయిల్ ధర పెంపునకు తమ ప్రభుత్వం కృషి చేస్తోందని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క (దీష్ట్రఘ్ఱ ఎఱనెత్తీుఝఖతీమ్ఖ) వ్యాఖ్యానించారు. ఖమ్మం జిల్లా వ్యవసాయంపై ఆధారపడిన జిల్లా అని పేర్కొన్నారు. ఈ రోజు(సోమవారం) ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం అంజనాపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన గోద్రెజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ కార్యక్రమానికి హాజరు కావాల్సి ఉందని.. వివిధ కారణాలతో సీఎం రాలేకపోయారని చెప్పుకొచ్చారు.

## షాపులో లేని యూరియా యాప్ లో దొరుకుతుందా?: కెటిఆర్

హైదరాబాద్:

ఏ ఒక్క ఊరిలో కాంగ్రెస్ వందశాతం రుణ మాఫీ చేసినట్టు చూపెట్టాలని అడిగానని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ తెలిపారు. వందశాతం రుణమాఫీ చూపెడితే రాజీనామా చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ భవన్ లో కెటిఆర్ మీడియాతో మాట్లాడుతూ.. రుణమాఫీ కూడా సక్రమంగా చేయలేదని, షాపులో లేని యూరియా యాప్ లో దొరుకుతదా అని ప్రశ్నించారు. కరెంట్ కూడా సక్రమంగా ఇవ్వడం లేదని, ధాన్యం బస్తాలు కూడా దొరకడం లేదని విమర్శించారు. సంచులన్నీ ఢిల్లీకి పంపుతున్నారని, 4 సార్లు రైతుబంధు ఎగ్గొట్టారని కెటిఆర్ మండిపడ్డారు. కౌలు రైతులకు రూ. 15 వేలు ఇస్తానని మోసం చేశారని, మహిళలకు రూ.2,500 ఇస్తానని దగా చేశారని ధ్వజమెత్తారు. వృద్ధులకు రూ. 4 వేల పెన్షన్ ఇవ్వలేదని, ఒక ఎకరానికి ఒక మీటింగ్ పెడుతున్నారని ఎద్దేవా చేశారు. కాళేశ్వరం దగ్గర నీళ్లు సముద్రం లోకి వెళ్తున్నాయని, పంప్ ఆన్ చేస్తే నిజాం సాగర్ నిండుతుందని సూచించారు. సిఎం రేవంత్ రెడ్డి చెప్పిన అబద్ధమే ఆయనకు అడ్డం వస్తుందని దుయ్యబట్టారు. లక్ష క్యూసెక్కుల నీరు వృధాగా పోతుందని, రైతులంటే రేవంత్ కు పట్టింపు లేదని కెటిఆర్ ఆవేదన వ్యక్తం చేశారు.



# వారి రాక కోసం ఎదురుచూస్తున్నాం: ఇరాన్ విదేశాంగ ప్రతినిధి

ఇంటర్నెట్ డెస్క్: అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

అమెరికా–ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు అంతకంతకూ పెరుగుతూనే ఉన్నాయి. ఇరాన్‌పై దాడుల్ని మరింత తీవ్రం చేస్తామని అగ్రరాజ్య అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల చేసిన వ్యాఖ్యలపై ఇరాన్ ఘాటుగా స్పందించింది. ఇరాన్ చమురు నిల్వలకు కీలక ప్రాంతమైన ఖార్గ్ ద్వీపాన్ని స్వాధీనం చేసుకునేందుకు అమెరికా చేసే ఏ సాహసానికైనా తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించింది. ఆ దేశ సైన్యం ఎలాంటి భూతల దండయాత్ర చేసినా.. స్వాగతం పలికేందుకు తాము నిమిషాలు లెక్కిస్తున్నామని ఇరాన్ విదేశాంగ ప్రతినిధి ఇస్మాయిల్ బఘేయి హెచ్చరించారు. 'ఇరాన్‌పై దాడి చేస్తే అమెరికా తీవ్ర పర్యవసానాలు ఎదుర్కోవాలి. ఆ ప్రాంతవాసులు వారి రాక కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు' అని ఆయన అన్నారు. ఇరాన్ తీరానికి 55 కి.మీ. దూరంలో బుషెహర్ ప్రావిన్స్‌లో ఉన్న ఖార్గ్.. ఇరాన్ చమురు పరిశ్రమకు అత్యంత ప్రధానమైంది. ఆ దేశ చమురు ఎగుమతుల్లో సుమారు 90 శాతం ఈ ద్వీపమే నిర్వహిస్తోంది.కాగా.. అమెరికాతో కుదిరిన మధ్యంతర ఒప్పందంపై ఇరాన్ వైఖరిని బఘేయి పునరుద్ఘాటించారు. దానిపై పూర్తి స్పష్టత ఉందని, అందులోని 14 నిబంధనలపై ఎలాంటి సందేహమూ అక్కర్లేదని ఆయన చెప్పుకొచ్చారు. 'హోర్ముజ్ జలసంధి భవిష్యత్తు నిర్వహణ బాధ్యత ఇరాన్‌పైనే ఉంటుందని మేం మొదట్నుంచీ చెబుతూనే ఉన్నాం. అదే విషయాన్ని ఒమన్‌తో సంప్రదింపులు, ప్రాంతీయ దేశాలతో చర్చల ద్వారా ముందుకు తీసుకువెళ్తాం. దౌత్యపరమైన కట్టుబాట్ల నుంచి వాషింగ్టన్ వైదొలగకూడదు. ఈ ఒప్పందం పూర్తి స్పష్టంగా ఉంది. దీనిని ఉల్లంఘించేందుకు అమెరికాకు ఎలాంటి సాకులూ లేవు' అని బఘేయి చెప్పారు.అమెరికా అధ్యక్షుడు ట్రంప్.. ఖార్గ్ ద్వీపాన్ని స్వాధీనం చేసుకునే ప్రయత్నంతో పాటు సైనిక చర్యలను ముమ్మరం చేయడం గురించి పదేపదే ప్రస్తావించారు. ఒకవేళ ఖార్గ్‌ను యూఎస్ స్వాధీనం చేసుకుంటే.. ఇరాన్ చమురు ఎగుమతులకు కీలకమైన ఆ ప్రదేశంపై అమెరికా సైన్యం నియంత్రణ సాధించి, ఇరాన్ ఆర్థిక వ్యవస్థపై ఒత్తిడి తెచ్చినట్టువుతుంది. అయితే.. ఖార్గ్‌ను స్వాధీనం చేసుకోవడం, ఆక్రమించుకోవడం వల్ల అమెరికాకు తీవ్ర నష్టం వాటిల్లే అవకాశముందని నిపుణులు భావిస్తున్నారు.

# ఫిఫా ఫైనల్ వేళ కలకలం.. విమానాన్ని తరిమికొట్టిన ఎఫ్-16 ఫైటర్ జెట్లు

స్పోర్ట్స్ డెస్క్: అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

అమెరికాలోని న్యూజెర్సీ వేదికగా ఫిఫా ప్రపంచకప్ 026 ఫైనల్ జరిగిన సంగతి తెలిసిందే. అర్జెంటీనా, స్పెయిన్ మధ్య జరిగిన ఈ తుది పోరుకు యూఎస్ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హాజరయ్యారు. దీంతో ఆ రాష్ట్రంలోని బెడ్‌మిన్‌స్టర్, ఈస్ట్ రూథర్‌ఫర్డ్ ప్రాంతాల్లో పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశారు. అంతేకాక ఆ ప్రాంతాల్లోని గగనతలలో విమానాల రాకపోకలపై తాత్కాలిక ఆంక్షలు విధించారు. ఈ ఆంక్షలను ఉల్లంఘించి మ్యాచ్ జరిగే ప్రాంతంలోని గగనతలలో కొన్ని విమానాలను ఎఫ్–16 ఫైటర్ జెట్లు తరిమాయి. ఈ విషయాన్ని నార్త్ అమెరికన్ ఏరోస్పేస్ డిఫెన్స్ కమాండ్ ఓ ప్రకటనలో వెల్లడించింది.ఆంక్షలు ఉన్న ప్రాంతంలోకి 10కి పైగా పౌర విమానాలు ప్రవేశించాయని, వీటిల్లో కొన్ని తమ పొరపాటును గుర్తించి దారిమళ్లాయని అధికారులు తెలిపారు. అయితే మరో మూడు విమానాలను మాత్రం తాము అడ్డుకొని, పంపించాల్సి వచ్చిందని డిఫెన్స్ కమాండ్ వెల్లడించింది. రెండు సందర్భాల్లో పైలట్లను హెచ్చరించేందుకు మంటలు వెలువరించాల్సి వచ్చిందని అధికారులు పేర్కొన్నారు. దేశాధినేత భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ, అలానే ప్రజలకు ఎలాంటి ప్రమాదం లేకుండా ఫైటర్ జెట్లు ఆ మంటలు వెలువరించాయని రక్షణ దళ అధికారులు తెలిపారు.ఈస్ట్ రూథర్‌ఫర్డ్‌లోని మెట్‌లైఫ్ స్టేడియంలో స్పెయిన్– అర్జెంటీనా మధ్య నువ్వానేనా అన్నట్టు జరిగిన ఫిఫా ప్రపంచకప్ ఫైనల్ మ్యాచ్‌ను ట్రంప్ (ఞశీఞ్ఖ్ఞ్రీ ఎతీబఎజూ) వీక్షించారు. ఈ మ్యాచ్ సమయంలో స్టేడియంలో ప్రపంచస్థాయి క్రీడాకారులు, ప్రముఖులు, భారీ సంఖ్యలో ఫుట్‌బాల్ అభిమానులు ఉన్నారు. ఇక మ్యాచ్ విషయానికి వస్తే... అర్జెంటీనాపై స్పెయిన్ 1–0 తేడాతో విజయం సాధించి.. విశ్వ విజేతగా నిలిచింది. ఇక మ్యాచ్ ప్రారంభానికి ముందు స్టేడియంలోకి రావడానికి ముందు ట్రంప్ కొద్దిసేపు విహంగ వీక్షణం చేశారు.

# కాక్రోజ్ జనతా పార్టీ అధ్యక్షుడు అభిజిత్ దీప్కే అరెస్ట్.. ఖండించిన పోలీసులు

న్యూఢిల్లీ, అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

కాక్రోజ్ జనతా పార్టీ (సీజేపీ) అధ్యక్షుడు అభిజిత్ దీప్కేను అరెస్ట్ చేశారంటూ వస్తున్న వార్తలను ఢిల్లీ పోలీసులు ఖండించారు. సోషల్ మీడియాలో ఫేక్ న్యూస్, అసత్య ప్రచారాలను నమ్మ వద్దని ప్రజలకు వారు స్పష్టం చేశారు. అభిజిత్ దీప్కే .. జంతర్ మంతర్ ధర్నా పాయింట్ వద్ద ఉన్నారని ఢిల్లీ పోలీసులు వివరించారు. అభిజిత్‌ను పోలీసులు అదుపులోకి తీసుకోవడం కానీ.. అరెస్ట్ చేయడం కానీ జరగలేదని కాక్రోచ్ జనతా పార్టీ ప్రకటించింది.నీట్ పేపర్ లీక్, విద్యావ్యవస్థలోని లోపాల నేపథ్యంలో కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్.. పదవికి రాజీనామా చేయాలని కాక్రోచ్ జనతా పార్టీ డిమాండ్ చేస్తుంది. ఈ నేపథ్యంలో ఈ రోజు (సోమవారం) చలో పార్లమెంట్‌కు ఆ పార్టీ పిలుపునిచ్చింది. ఈ యాత్రకు ఢిల్లీ పోలీసులు అనుమతి ఇవ్వలేదు. ఈ యాత్రలో భారీగా యువత పాల్గొంది. ఈ యాత్రను అడ్డుకునేందుకు పోలీసులు ఎక్కడికక్కడ భారీగా ఏర్పాట్లు చేశారు. అయినా నిరసనకారులు భారీ సంఖ్యలో పార్లమెంట్ వైపునకు దూసుకెళ్లారు. వారిని నిలువరించేందుకు పోలీసులు లాఠీ ఛార్జ్ చేశారు. భాష్పవాయుగోళాలు ప్రయోగించారు. దీంతో నిరసనకార్లు.. పోలీసులపైకి రాళ్లు రువ్వారు. పలువురు పోలీసులకు గాయాలయ్యాయి. దీంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది.

### గీతాంజలిపై దాడి..

ఇంకోవైపు ఈ యాత్రలో పాల్గొన్న సోనమ్ వాంగ్ చుక్ భార్య గీతాంజలి జుట్టు పట్టుకుని ఢిల్లీ పోలీసులు లాగారు. దీంతో గీతాంజలిపై పోలీసులు దాడి చేశారంటూ సీజేపీ ఆరోపించింది. ఈ ర్యాలీలో పాల్గొన్న 12 ఏళ్ల బాలికపై పోలీసులు దాడి చేశారని.. దీంతో ఆమె తల పగిలిందని వివరించింది. మరో 40 నుంచి 50 మంది సీజేపీ కార్యకర్తల తలలు పగిలిపోయాయని కాక్రోచ్ జనతా పార్టీ ప్రకటించింది.

### నేటి నుంచి వర్షా కాల సమావేశాలు..

సోమవారం నుంచి పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభమయ్యాయి. దీంతో పార్లమెంట్, జంతర్ మంతర్‌తోపాటు ఢిల్లీలోని వివిధ ముఖ్య ప్రాంతాల్లో పోలీసులు భారీగా మోహరించారు. జూన్ 28వ తేదీ నుంచి నిరాహార దీక్ష చేపట్టిన ప్రముఖ పర్యావరణ ఉద్యమకారుడు సోనమ్ వాంగ్‌చుక్‌ను శనివారం బలవంతంగా సప్దర్ జంగ్ ఆసుపత్రికి తరలించారు. కాక్రోచ్ జనతా పార్టీ పిలుపునిచ్చిన చలో పార్లమెంట్ యాత్రకు ఆయన మద్దతు తెలిపిన సంగతి తెలిసిందే.

# రూ.10వేలు చెల్లించి ఇందిరమ్మ ఇళ్లకు దరఖాస్తు చేసుకోవాలి

ఆగస్టు 10వ తేదీ వరకు దరఖాస్తులు

మీ సేవ, వాట్సాప్, వెబ్‌సైట్‌లో వీటికోసం దరఖాస్తు

డ్రా పద్ధతిలో లబ్ధిదారుల ఎంపిక

ఫ్లాట్లు పదేళ్ల పాటు అమ్మరాదని.. అద్దెకు ఇవ్వరాదు

కుటుంబంలో ఒకరికి ఇళ్లకు దరఖాస్తు చేసుకునే అవకాశం

ఇల్లు, స్థలం లేనివారికి తొలివిడతలో ప్రాధాన్యం

లబ్ధిదారుల పేరిట స్థలం రిజిస్ట్రేషన్

మంత్రులు పొంగులేటి, శ్రీధర్ బాబు, పొన్నం

హైదరాబాద్,అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

క్యూర్ పరిధిలో ఫ్లాట్ల కోసం రేపటి నుంచి ఆగస్టు 10వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నామని తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వ్యాఖ్యానించారు. మీ సేవ, వాట్సాప్, వెబ్‌సైట్‌లో వీటికోసం దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. రూ.10వేల టోకెన్ చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. డ్రా పద్ధతిలో లబ్ధిదారుల ఎంపిక ఉంటుందని స్పష్టం చేశారు. డ్రాలో ఇల్లు రానివారి డబ్బులు వెంటనే చెల్లిస్తామని వెల్లడించారు. ఆయా ఫ్లాట్లు పదేళ్ల పాటు అమ్మరాదని.. అద్దెకు ఇవ్వరాదని షరతును విధిస్తామని అన్నారు. కుటుంబంలో ఒకరికి ఇళ్లకు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు.

### వారికి తొలివిడతలో ప్రాధాన్యం కల్పిస్తాం..

క్యూర్ పరిధిలో ఇల్లు, స్థలం లేనివారికి తొలివిడతలో ప్రాధాన్యం కల్పిస్తామని మంత్రి చెప్పుకొచ్చారు. లబ్ధిదారుల పేరిట స్థలం రిజిస్ట్రేషన్ చేస్తామని తెలిపారు. స్థలంతో పాటు రూ.5లక్షల సబ్సిడీ అందజేస్తామని పేర్కొన్నారు. ఈరోజు (సోమవారం) ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన వాట్సాప్ దరఖాస్తులు, ా×+ ఇళ్ల బ్రోచర్‌లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, అజారుద్దీన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడారు.

### రూ.5లక్షల సహాయం అందజేస్తాం..

వారికి స్థలం ఇవ్వడంతో పాటు రూ.5లక్షల సహాయం అందజేస్తామని మంత్రి పొంగులేటి వెల్లడించారు. పదేళ్ల వరకు ఇళ్లు అమ్ముకునే అవకాశం లేదని చెప్పుకొచ్చారు. జఖ=జులో మొదటి దశలో 16నియోజకవర్గాల్లో ఇస్తున్నామని.. త్వరలోనే మిగిలిన నియోజకవర్గాల్లో కూడా ఇళ్లు ఇస్తామని స్పష్టం చేశారు. ఆయా పార్టీలు, రాజకీయాలకు సంబంధం లేకుండా ఇళ్లను కేటాయిస్తామనిపేర్కొన్నారు. రాష్ట్రంలో రెండు లక్షల ఇందిరమ్మ ఇళ్లు పూర్తి అవుతున్నాయని ఇప్పటికే రెండు విడతల్లో ఏడు లక్షల ఇళ్లు మంజూరు చేశామని పేర్కొన్నారు. ఇప్పటి వరకు సొంత స్థలాలు ఉన్న వారికి ఇందిరమ్మ ఇళ్లు అందజేశామని వెల్లడించారు.

### ఇంటి స్థలంలేని పేదల కల నెరవేరుస్తాం..



ఇంటి స్థలంలేని పేదలకు కూడా వీటిని అందజేయాలని తమ ప్రభుత్వం నిర్ణయించిందని మంత్రి పొంగులేటి వివరించారు. లాభం, స్వార్థం లేకుండా పేదలకు ఇళ్లు నిర్మించి అందజేస్తున్నామని పేర్కొన్నారు. జఖ=జు పరిధిలో ఇళ్లు కట్టించే పథకాన్ని ఈ రోజు ప్రారంభించామని తెలిపారు. ఇందుకోసం పదహారు నియోజకవర్గాల్లో స్థలాలు ఎంపిక చేశామని చెప్పుకొచ్చారు. 528 అడుగుల చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఫ్లాట్లను నిర్మిస్తున్నామని వెల్లడించారు. కేసీఆర్ హయాంలో తప్పిదాలతో అప్పుడు కట్టిన ఫ్లాట్లు ఉపయోగపడకుండా పోయాయని చెప్పారు. నగరానికి దూరంగా 35 కిలోమీటర్ల దూరంలో కట్టడంతో పేదలు అక్కడకు వెళ్లలేదని తెలిపారు.

### పేదలకు ఇళ్లు ఇస్తామంటే కొందరు హేళన చేశారు..

చదరపు గజానికి లక్షల విలువ ఉండే కోర్ ప్రాంతంలో టవర్లు నిర్మించి పేదలకు ఇస్తామని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. పేదలకు ఇళ్లు ఇస్తామంటే కొందరు హేళన చేశారని అన్నారు. ఈ పథకం ఫెయిల్ అయితే విమర్శించాలని కొందరు



సంతోషపడ్డారని చెప్పుకొచ్చారు. రాష్ట్రానికి ఆర్థిక ఇబ్బందులు ఉన్నా పేదలకు ఇంటి కల నెరవేర్చాలని తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని తెలిపారు. బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో కూడా ఇలా ఇళ్లు కట్టించి ఇవ్వడం లేదని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు

### పారదర్శకంగా ఇళ్ల కేటాయింపు: మంత్రి శ్రీధర్ బాబు

గుడిసెలు లేని తెలంగాణ రాష్ట్రం తమ ప్రభుత్వం లక్ష్యమని మంత్రి శ్రీధర్ బాబు వ్యాఖ్యానించారు. ఆ లక్ష్యంతోనే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం శ్రీకారం చుట్టామని పేర్కొన్నారు. నాలుగు దశాబ్దాల క్రితమే కాంగ్రెస్ ప్రభుత్వం ా×+ ఇళ్లను నిర్మించిందని తెలిపారు. నగరంలో చాలాచోట్ల హౌసింగ్ బోర్డు కాలనీలు ఉన్నాయని ప్రస్తావించారు. ఎంత విలువైన భూమి అయినా పేదలకు ఇవ్వాలని తాము నిర్ణయించామని చెప్పుకొచ్చారు. పారదర్శకంగా ఇళ్ల కేటాయింపు జరుగుతోందని స్పష్టం చేశారు. ఇళ్ల కేటాయింపుల్లో రిజర్వేషన్లు అమలు చేస్తామని తెలిపారు. మొదటి విడతలో 16నియోజకవర్గాల్లో 7680 ఫ్లాట్లను నిర్మిస్తామని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు.

### హౌసింగ్ విభాగాన్ని పునరుద్ధరించాం: మంత్రి పొన్నం ప్రభాకర్

పరిధిలోని ప్రజలకు మంత్రి పొన్నం ప్రభాకర్ శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాద్‌లో స్థలం లేని పేదలు కిరాయి ఇళ్లలో ఉంటున్నారని తెలిపారు. లో పేదలకు తమ ప్రభుత్వమే స్థలం ఇచ్చి ఇందిరమ్మ ఇళ్లను నిర్మించుకునే పథకాన్ని ప్రారంభించామని వెల్లడించారు. గత ప్రభుత్వం హౌసింగ్ విభాగాన్నే రద్దు చేసిందని చెప్పుకొచ్చారు. తాము దాన్ని పునరుద్ధరించామని అన్నారు. బల్కంపేట ఎల్లమ్మ బోనాల ముందు జఖ=జులో ఈ పథకం ప్రారంభించామని వెల్లడించారు. మళ్లీ వచ్చే బోనాల నాటికి ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలని టార్గెట్‌గా పెట్టుకున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

# పార్లమెంట్ సమావేశాలు సజావుగా సాగేలా చూడాలి: ప్రధాని మోదీ

ఢిల్లీ, అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

పార్లమెంట్ సమావేశాలు సజావుగా సాగేలా చూడాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ వ్యాఖ్యానించారు. ఈ సమావేశాలు నిర్మాణాత్మకంగా జరుగుతాయని ఆశిస్తున్నానని పేర్కొన్నారు. గత నెల రోజులుగా దేశంలో అనేక పరిణామాలు జరిగాయని వెల్లడించారు. అంతరిక్ష ప్రస్థానంలో నవశకం ప్రారంభమైందని తెలిపారు.స్టార్టప్ కంపెనీ తయారు చేసిన విక్రమ్–1 రాకెట్ విజయవంతంగా నింగిలోకి దూసుకెళ్లిందని వివరించారు. ఈరోజు (సోమవారం) పార్లమెంట్ దగ్గర మీడియాతో ప్రధాని మాట్లాడారు. భారత అంతరిక్ష ప్రస్థానంలో కీలక ఘట్టం ఆవిష్కృతమైందని ఉద్ఘాటించారు. భారతదేశ యువత అంతరిక్షంలోకి దూసుకుపోయిందని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. విక్రమ్–1 విజయం వెనుక యువత పాత్ర కీలకమని తెలిపారు. స్కైరూట్ విజయవంతం అవడం దేశానికి గర్వకారణమని పేర్కొన్నారు. రాజస్థాన్‌లో అతిపెద్ద ఆయిల్ రిఫైనరీని దేశానికి అంకితం చేశామని వెల్లడించారు. ఒక సెమీ కండక్టర్ ప్లాంట్, గ్రీన్ హైడ్రోజన్ రైలును ప్రారంభించామని తెలిపారు. యుద్ధంతో చాలా దేశాలకు నష్టం జరుగుతోందని చెప్పారు. చమురు ధరలు అమాంతం పెరుగుతున్నాయని తెలిపారు. 7.7శాతం గ్రోత్‌రేట్ భారత్ నమోదు చేస్తోందని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

# ట్రైనీ ఐపీఎస్ ఉదయ్ కృష్ణారెడ్డి ఆత్మహత్యాయత్నం.. పరిస్థితి విషమం

హైదరాబాద్,

ట్రైనీ ఐపీఎస్ ఉదయ్ కృష్ణారెడ్డి ఆత్మహత్యకు యత్నించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో ఆయనను ఆస్పత్రికి తరలించారు. ఎర్రగడ్డలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో కృష్ణారెడ్డికి చికిత్స అందిస్తున్నారు. నిన్న(ఆదివారం) కృష్ణారెడ్డిపై లైంగిక వేధింపుల కేసు నమోదైన విషయం తెలిసిందే. తనను లైంగికంగా వేధింపులకు గురిచేస్తున్నాడంటూ ట్రైనీ ఐపీఎస్‌పై మరో మహిళా ట్రైనీ ఐపీఎస్ ఫిర్యాదు చేశారు. దీంతో అత్తాపూర్ పోలీసులు కృష్ణారెడ్డిపై బీఎన్ఎస్‌లోని పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ఈ అంశంపై ఎనిమిది రోజుల్లోగా వివరణ ఇవ్వాలంటూ ట్రైనీ ఐపీఎస్‌కు పోలీసులు నోటీసులు కూడా జారీ చేశారు. అయితే ఈ ఘటన అనంతరం సొంతూరుకు వెళ్లిపోయిన కృష్ణారెడ్డి.. నిన్న సాయంత్రం మోతీనగర్‌లోని స్నేహితుడి ఇంటికి వచ్చినట్లు తెలుస్తోంది.

# గోద్రెజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభం..

ఖమ్మం జిల్లా: అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

కొనిజర్ల మండలం అంజనాపురంలో నిర్మించిన గోద్రెజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లాలో గోద్రెజ్ కంపెనీ ఆయిల్ పామ్ కాంప్లెక్స్ నిర్మించడం సంతోషంగా ఉందని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. ఈ కాంప్లెక్స్‌లో అత్యాధునిక సీడ్ గార్డెన్ ఏర్పాటు చేశారని తెలిపారు. గోద్రెజ్ కంపెనీకి అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పిస్తున్నామని, రైతులకు అన్ని విధాలా అందుబాటులో ఉండేలా కంపెని సేవలందించాలని ఆకాంక్షించారు.ఆయిల్ పామ్ సాగులో తెలంగాణ ముందు ఉందని మంత్రి తుమ్మల తెలిపారు. రాష్ట్రంలో పది లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగుకు కృషి జరుగుతోందని చెప్పారు. ఈ సందర్భంగా రైతులంతా ఈ పంట సాగుకు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఆయిల్ పామ్‌తో ఎలాంటి నష్టం ఉండదన్నారు. ఆయిల్ పామ్ కింద ఇప్పటికే మూడు ఫ్యాక్టరీల నిర్మాణం పూర్తయిందని, మరో ఆరు ఫ్యాక్టరీల నిర్మాణం జరుగుతోందని వెల్లడించారు. తెలంగాణ భూములు ఆయిల్ పామ్ సాగుకు అనుకూలమని మంత్రి పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో అన్ని జిల్లాల్లో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీల నిర్మాణం జరగాలన్నదే తన లక్ష్యమని చెప్పుకొచ్చారు. దక్షిణ భారతదేశ నేతలందరూ ఆయిల్ పామ్ దిగుమతిపై సుంకం తగ్గించాలని కోరుతున్నామని మంత్రి చెప్పారు. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.రైతులకు అవసరమైన అన్ని వసతులు కల్పిస్తున్నామని, ఆయిల్ పామ్ సాగుతో వారి జీవితాల్లో వెలుగులు నింపుతామన్నారు మంత్రి తుమ్మల. తన యాభై సంవత్సరాల వ్యవసాయ అనుభవంలో ఎన్నో పంటలు పండించామని, ఏ పంటకు రాని ఆదాయం దీనికి వస్తుందన్నారు. ఆయిల్ పామ్‌ను ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన నాటి నుంచి తాను కూడా సాగు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. మరోవైపు, ఎల్‌నినో ప్రపంచాన్ని కబళించే పరిస్థితి ఉందని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. దాని కారణంగా రుతుపవనాలు సరిగా రాలేదని, మానవజాతి చేసిన విధ్వంసం తిరిగి మన పాలిటే మహమ్మారిగా మారిందన్నారు. దక్షిణ భారతదేశంలో ఎల్‌నినో ప్రభావం ఎక్కువగా ఉందని, ఉద్యానవన పంటల సాగుతో భూములను చల్లబరచాలని మంత్రి తుమ్మల పేర్కొన్నారు.



అరుణ్ సమాచారమ్

# బుల్లెట్ ట్రైన్ కోసం భూ సేకరణ

### బహదూర్ గూడ వద్ద తీవ్ర ఉద్రిక్తత

### అధికారుల తీరుపై రైతుల మండిపాటు

### భూముల జోలికి వస్తే ఊరుకోబోమని హెచ్చరిక

### ఐదురోజులుగా కొనసాగుతున్న ఆందోళన

**రంగారెడ్డి,**

శంషాబాద్ బహదూర్ గూడలో ఉద్రిక్తత నెలకొంది. బుల్లెట్ ట్రైన్ కోసం భూములు ఇచ్చేందుకు రైతులు నిరాకరిస్తున్నారు. బహదూర్ గూడా భూముల దగ్గరకు హైడ్రా అధికారులు భారీగా చేరుకున్నారు. భూముల వ్యవహారంలో ఐదు రోజులుగా రైతుల ఆందోళన కొనసాగుతోంది. స్పష్టమైన హామీ ఇచ్చాకే భూములు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో.. బహదూర్‌గూడ భూముల జోలికొస్తే ఖబర్దార్ అంటూ.. రాజేంద్రనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి హెచ్చరించారు. హైడ్రా కానీ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల కోసం పనిచేస్తుందని అనుకున్నాం. కానీ మీరు బ్లాక్ మెయిలర్‌లు ప్రజలను భయపెట్టడానికి వచ్చిన హైడ్రా అంటూ విరుచుకుపడ్డారు. బహదూర్‌గూడా భూములపై స్టాటస్‌కో ఉంది కాబట్టి జిల్లా కలెక్టర్ కోర్టు అనుమతి లేకుండా భూముల జోలికి వస్తే ఊరుకునేది లేదని ప్రజాక్షేత్రంలో నిలబెడతామని అన్నారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం బహదూర్‌గూడలో చేపట్టిన రైతు నిరసన ఐదో రోజుకు చేరింది. రైతులకు ఈరోజు మద్దతుగా బీఆర్ఎస్ పార్టీ రాజేందర్ నగర్ ఇంచార్జ్ పట్ల కార్తీక్ రెడ్డి నిలబడ్డారు. బహదూర్ గూడ లోని వ్యవసాయ పొలాలని తరతరాలుగా సాగు చేసుకుంటూ వస్తున్న ప్రజలకు బులెట్ ట్రైన్ పేరుతో లాక్కోవాలని చూస్తుంది. కానీ ముమ్మాటికి రైతుల పక్షాన ఉండి పోరాడుతాం, ఎక్కడికైనా వెళతాం కానీ రైతుల భూములను లాక్కునే ప్రసక్తి లేదంటూ ప్రభుత్వానికి సవాల్ విసిరారు. భూముల రైతులను పిలిచి బెదిరించి భూములను తీసుకునే ప్రయత్నం చేస్తున్నారని తెలిసింది. కానీ బీఆర్ఎస్ పార్టీ రైతుల పక్షాన నిలబడుతుందని ఎట్టి పరిస్థితుల్లో రైతులకు అన్యాయం జరగకుండా చూస్తామని రైతులకు హామీ ఇచ్చారు. రానున్న 2 సంవత్సరాల్లో కెసిఆర్ ప్రభుత్వం రాబోతుంది కాబట్టి బహదూర్ గూడా రైతులు ఎట్టి పరిస్థితుల్లో ఆందోళన చెందొద్దని అందరికీ కెసిఆర్ చేతుల మీదుగా పట్టా, పాసు పుస్తకాలు ఇప్పిస్తామని హామీ ఇచ్చారు.

# రవాణాశాఖ నిబంధలను కఠినతరం

### నిబంధనలు ఉల్లంఘించే వాహనాలపై నజర్

### తనిఖీలు ముమ్మరం చేయనున్న అధికారులు

**హైదరాబాద్,**

:రాష్ట్రవ్యాప్తంగా రవాణా నిబంధనలను కఠినతరం చేశారు. ఉల్లంఘించే వాహనాలపై ఉక్కుపాదం మోపాలని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించడంతో అధికారులు తగు చర్యలకు దిగుతున్నారు. ముఖ్యంగా స్కూల్ బస్సులతో పాటు, అధికా లోడ్‌తో వెళ్లే వాహనాలపై దృష్టి సారించారు. రవాణా శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ కార్యకలాపాలను మరింత విస్తృతం చేసి, నిబంధనలు పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఓవర్‌లోడింగ్ వాహనాలు, త్రైమాసిక పన్నులు చెల్లించని వాహనాలు, ఫిట్‌నెస్ సర్టిఫికేట్ లేని వాహనాలపై ప్రత్యేక నిఘా పెట్టారు. రాష్ట్రవ్యాప్తంగా విస్తృతంగా తనిఖీలు చేపట్టి, నిబంధనలు ఉల్లంఘిస్తున్న వాహనాలను అవసరమైతే వెంటనే సీజ్ చేయాలని రవాణా అధికారులు క్షేత్రస్థాయి అధికారులను ఆదేశించారు. గతంలో చెక్‌పోస్టులను రద్దు చేసిన సమయంలోనే ఎన్‌ఫోర్స్‌మెంట్‌ను మరింత బలోపేతం చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. అందువల్ల ప్రస్తుతం అందుబాటులో ఉన్న సిబ్బందిని అత్యంత సమర్థవంతంగా వినియోగించుకుంటూ తనిఖీల వేగాన్ని పెంచనున్నారు. జూన్ 8 నుంచి ఉమ్మడి జిల్లాల వ్యాప్తంగా రంగంలోకి దించిన మొబైల్ స్క్వాడ్‌ల పనితీరును ఇటీవలే మంత్రి పొన్నం సమీక్షించారు. త్రైమాసిక పన్నులు చెల్లించకుండా ఎగవేస్తున్న వాహన యజమానులపై భారీ జరిమానాలు విధించడంతో పాటు వాహనాలను స్వాధీనం చేసుకోవాలని మంత్రి పేర్కొన్నారు. అలాగే ప్రయాణికుల భద్రత విషయంలో ఎలాంటి రాజీ పడొద్దని.. స్లీపర్ బస్సుల్లో జరిగే నిబంధనల ఉల్లంఘనలను ఏమాత్రం ఉపేక్షించకుండా, గుర్తించిన వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.


# తుంగభద్ర పరివాహక రాష్ట్రాలతో భేటీ

### 27 హైదవర్ కమిటీ తొలి సమావేశం

### నీటి సమస్యలపై చర్చించనున్న కమిటీ

**అమరావతి**

తుంగభద్ర పరీవాహక ప్రాంతంలోని ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాలు ఎదుర్కొంటున్న సమస్యలపై సమగ్ర అధ్యయనం కోసం కేంద్రం ప్రభుత్వం నియమించిన హైపవర్ కమిటీ తొలిసారిగా ఈనెల 27న ఢిల్లీలో కేంద్ర జలసంఘం కార్యాలయంలో సమావేశం కానుంది. సీడబ్ల్యూసీ సభ్యుడుయోగేష్ పైథంకర్ అధ్యక్షతన ఏపీ ఈఎన్సీ కె.నరసింహమూర్తి, కర్ణాటక జలవనరుల శాఖ కార్యదర్శి బీఎస్ శివశంకర్, తెలంగాణ ఈఎన్సీ ఓవీ రమేష్ బాబు, సీడబ్ల్యూసీ సీఈలు అభిషేక్ బెనర్జీ, సంజయ్ గంగ్వార్, శరబ్‌జీత్‌సింగ్ భక్షీ, ఓంప్రకాష్ గుప్తా సభ్యులుగా ఉన్న ఈ కమిటీకి తుంగభద్ర బోర్డు కార్యదర్శి ఆస్మా ఖాతూన్ సభ్య కార్యదర్శిగా వ్యవహరిస్తారు. గత నెల 25న తుంగభద్ర డ్యామ్ కొత్త గేట్లు ప్రారంభ కార్యక్రమానికి కేంద్ర జల్ శక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌తోపాటు ఏపీ, తెలంగాణ, కర్ణాటక సీఎంలు చంద్రబాబు, రేవంత్‌రెడ్డి, డీకే శివకుమార్ హాజరై ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తుంగభద్ర జలాల వినియోగంలో ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. వాటిపై సమగ్రంగా అధ్యయనం చేసి బచావత్ ట్రిబ్యునల్ అవార్డుకు లోబడి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై నివేదిక ఇచ్చేందుకు హైపవర్ కమిటీని ఏర్పాటు చేస్తామని కేంద్ర జల్ శక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ ప్రకటించారు. ఆ మేరకు హైపవర్ కమిటీని ఏర్పాటు చేస్తూ ఈనెల 11న కేంద్ర జల్ శక్తి శాఖ జాయింట్ కమిషనర్ సంజయ్‌కుమార్‌సింగ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఏడు అంశాలపై అధ్యయనం చేసి ఆర్నెల్లలోగా నివేదిక ఇవ్వాలని ఆ కమిటీని నిర్దేశిరచారు. తుంగభద్ర హైపవర్ కమిటీ అధ్యయనం చేసే అంశాలివీ.. రాజోలిబండ డైవర్షన్ స్కీమ్ (ఆర్డీఎస్) కింద చారిత్రక వినివియోగం, నీటి అవసరాలు, నిర్వహణలో ఇబ్బందులు, ప్రస్తుత పరిస్థితిపై అధ్యయనం చేస్తారు. తుంగభద్ర డ్యాంలో ఏ మేరకు పూడిక చేరింది..? దాని వల్ల నీటి నిల్వ సామర్థ్యం ఎంత తవిగ్గింది..? సాగు, తాగునీటి అవసరాలు, జలవిద్యుదుత్పత్తిపై ఏ మేరకు ప్రభావం పడుతోంది..? డ్యామ్ భద్రత, వరద నియంత్రణ చర్యలపై సూచనలు చేస్తారు. తుంగభద్ర డ్యామ్‌లో పూడిక తీతకు సంబంధించి సాంకేతిక, ఆర్థిక అంశాలను పరిశీలించి లాభదాయక మార్గాలను సూచించడం. ఇకపై రిజర్వాయర్‌లో పూడిక చేరకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలు. ?ఆర్డీఎస్‌కు నీటి లభ్యవిత భరోసా కల్పింవిచేందుకు తుంగభద్ర డ్యావిమ్ దిగువన బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నిర్మించాల్సిన అవసరంతోపాటు ట్రిబ్యునల్ అవార్డులు, ఒప్పందాలు, న్యాయపరమైన ఆమోదంపై అధ్యయనం వంటివి పరిశీలిస్తారు. తుంగభద్ర డ్యామ్‌లో పూడికతీత వల్ల ప్రయోజనం ఉంటుందా? సమాంతరంగా బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నిర్మించడం వల్ల మేలు జరుగుతుందా? లాంటి అంశాలపై సాంకేతిక, ఆర్థిక సాధ్యాసాధ్యాల పరిశీలన. అంతర్రాష్ట్ర అంశాలు, సామాజిక, పర్యావరణ, న్యాయపరమైన చిక్కులపై అధ్యయనం. కృష్ణా జల వివాదాల ట్రిబ్యునల్ తీర్పులకు లోబడి రాష్ట్రాలకు వాటా మేరకు నీరు అందే అవకాశంపై పరిశీలన. అవసరమైతే సబ్ కమిటీలు ఏర్పాటు చేసి ప్రత్యేక ఆహ్వానితులను నియమించుకునేందుకు హైపర్ కమిటీకి అధికారాలు అప్పగించారు.



# మారుతున్న మహారాష్ట్ర రాజకీయం

## విలీనం దిశగా ఎన్సీపి వర్గాల చర్చలు

## మరింత బలహీనంగా ఉద్దవ్ శివసేన

**ముంబై,**

మహారాష్ట్ర రాజకీయాలు రంజుగా సాగుతున్నాయి. అధికార ఎన్‌డిఎ తనకు అనుకూలంగా పరిస్థితులను మార్చుకుంటోంది. అలాగే ఎన్సీపిని బలోపేతం చేసి అంటే రెండు వర్గాలను కలిపి దగ్గరకు తీసుకోవాలని చూస్తోంది. శరద్ పవార్ కూతురు సుప్రియా సులఅఏకు మంత్రి పదవిఒ కట్టబెట్టడం ఖాయంగా కనిపిస్తోంది. ఇకపోతే ఉద్ధవ్ నేతృత్వంలోని శివసేన ఇప్పటికే బలహీన పడింది. ఇదంతా ఒక ఎత్తయితే నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ(ఎన్సీపీ)లో ఉత్కంఠ నెలకొనడంతో మహారాష్ట్ర రాజకీయం మరింత ముదురుతోంది. అధికార కూటమికి చెందిన అజిత్ పవార్ వర్గం ఎన్సీపీలో, శరద్ పవార్(ఎస్పీ) నేతృత్వంలోని ఎన్సీపీ(ఎస్పీ)లో అంతర్గత పరిణామాలు వేగంగా మారుతున్న సంకేతాలు కనిపిస్తున్నాయి. సీఎం దేవేంద్ర ఫడణవీస్‌తో జరిగిన వరుస భేటీలు ఆ రాష్ట్ర రాజకీయాల్లో కొత్త ఊహాగానాలకు తెరతీస్తున్నాయి. ఎన్సీపీ సీనియర్ నేతలు ప్రజాపుల్ పటేల్, సునీల్ తట్కరే ఇటీవల సీఎం ఫడణవీస్‌ను కలవడం కూడా చర్చనీయాంశమైంది. ఆ మరుసటి రోజే డిప్యూటీ సీఎం సునేత్ర పవార్ కుమారుడు, ఎంపీ పార్థ్ పవార్ కూడా ముఖ్యమంత్రితో సమావేశమయ్యారు. ఈ భేటీలపై అధికారికంగా ఎలాంటి సమాచారం అందకపోయినా.. రాజకీయంగా మాత్రం ప్రాధాన్యం సంతరించుకుంది. ఇక.. పార్టీ వర్గాల సమాచారం ప్రకారం, ప్రజాపుల్ పటేల్, సునీల్ తట్కరేలు ప్రస్తుతం పార్టీ వ్యవహారాల్లో తమకు ప్రాధాన్యం తగ్గిందనే అసంతృప్తితో ఉన్నట్లు తెలుస్తోంది. అజిత్ పవార్ మరణానంతరం.. ఆయన సతీమణి
సునేత్ర పవార్ పార్టీ బాధ్యతలు చేపట్టగా, కుమారుడు పార్థ్ పవార్ కూడా పార్టీ వ్యవహారాల్లో ఎక్కువగా కల్పించుకుంటుండంతో కొందరు సీనియర్ నేతలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అయితే.. పార్టీని సరిదిద్దే చర్యలు తీసుకోవాలని ప్రజాపుల్ పటేల్ ఇటీవల బహిరంగంగా అనడం ఈ వాఖ్యలకు మరింత బలాన్ని చేకూరుస్తోంది. మరోవైపు పార్టీ జాతీయ కార్యదర్శి సచ్చిదానంద్ సింగ్.. సునేత్ర పవార్‌ను పార్టీ అధ్యక్షురాలిగా నియమించడాన్ని ప్రశ్నిస్తూ, ఆ ఎన్నిక చెల్లదని బహిరంగంగా వ్యాఖ్యానించడమూ పార్టీలో అసంతృప్తిని బయటపెట్టింది. మరోవైపు.. ఎస్పీ వర్గానికి చెందిన సీనియర్ నేత జయంత్ పాటిల్ కూడా ఇదే సమయంలో సీఎం ఫడణవీస్‌ను కలవడం రాజకీయ చర్చలకు మరింత ఊతమిచ్చింది. ప్రత్యర్థి వర్గాలకు చెందిన ముగ్గురు కీలక నేతలు ఏకకాలంలో ఇలా సీఎంను కలవడం వెనుక రాజకీయ ప్రాధాన్యం ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. యితే.. ఈ సమావేశాలు పూర్తిగా పాలనా అంశాలకే సంబంధించినవని సునీల్ తట్కరే స్పష్టం చేశారు. ఇందులో రాజకీయ కోణమేమీ లేదని, విలీనంపైనా ఎలాంటి చర్చ జరగలేదని ఆయన చెప్పారు. అజిత్ పవార్ జీవించి ఉన్న సమయంలోనే రెండు ఎన్సీపీ వర్గాల విలీనంపై చర్చలు జరిగాయని, ప్రస్తుతం అలాంటి ప్రతిపాదనలేమీ లేవని పేర్కొన్నారు. మరోవైపు, ప్రజాపుల్ పటేల్, సునీల్ తట్కరేలు శరద్ పవార్ వర్గానికి చెందిన కొందరు నేతలతో సంప్రదింపులు జరుపుతున్నారనే ప్రచారం కూడా సాగుతోంది. అయితే శరద్ పవార్ వర్గం ఈ వార్తలను ఖండించింది. తమ పార్టీ ఇప్పటికీ ఇండియా కూటమితోనే కొనసాగుతోందని ఆ పార్టీ ఎంపీ సుప్రియా సూలే స్పష్టం చేశారు. అధికారికంగా ఎలాంటి నిర్ణయం వెలువడకపోయినా, వరుస భేటీలు, పార్టీల్లో పెరుగుతున్న అసంతృప్తి, విలీనం లేదా రాజకీయ పునర్వ్యవస్థీకరణపై వినిపిస్తున్న ప్రచారం మహారాష్ట్ర రాజకీయాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. రానున్న రోజుల్లో ఈ పరిణామాలు ఎలాంటి మలుపు తిప్పుతాయనే ఉత్కంఠ సర్వత్రా నెలకొంది.




# పర్యాటక రంగంలో పెట్టుబడులకు ఏపీ అత్యంత సురక్షితం

### పర్యాటక మంత్రి కందుల దుర్గేష్

### "ఆల్ ఇండియా చాప్టర్ ఛైర్మన్ల సమావేశం 2026"కు ముఖ్య అతిథిగా మంత్రి

### సింగిల్ విండో విధానం ద్వారా శరవేగంగా పర్యాటక అనుమతులు

**అమరావతి,**

భారతదేశ దేశీయ పర్యాటక రంగ అభివృద్ధిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అత్యంత కీలకమైన భూమిక పోషిస్తోందని, పర్యాటక రంగాన్ని ఒక వ్యూహాత్మక ఆర్థిక శక్తిగా తీర్చిదిద్దడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. శనివారం న్యూఢిల్లీలోని చాణక్యపురి 'హోటల్ జింజర్' వేదికగా అసోసియేషన్ ఆఫ్ డొమెస్టిక్ టూర్ ఆపరేటర్స్ ఆఫ్ ఇండియా నిర్వహించిన "ఆల్ ఇండియా చాప్టర్ ఛైర్మన్ల సమావేశం 2026"కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. "స్వదేశీ పర్యటన్ ? సశక్త్ భారత్" అనే ప్రధాన ఇతివృత్తంతో.. ఆంధ్రప్రదేశ్ మరియు ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలపై ప్రత్యేక ఫోకస్‌తో జరిగిన సదస్సు లో మంత్రి దుర్గేష్ కీలక ప్రసంగం చేశారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ, పర్యాటకరంగ సేవల్లో 30 ఏళ్లు పూర్తి చేసుకున్న ఎడిటిఓఐ సంస్థకు అభినందనలు తెలిపారు. దేశవ్యాప్తంగా 2,400 మందికి పైగా సభ్యులతో విస్తరించిన ఈ జాతీయ నెట్‌వర్క్, భారతీయ పర్యాటక రంగాన్ని ముందుకు నడిపించడంలో కీలక పాత్ర పోషిస్తోందని కొనియాడారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల దూరదృష్టితో కూడిన నాయకత్వంలో, రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా కల్పించామని, పబ్లిక్-ప్రైవేట్ పార్టనర్‌షిప్ పద్ధతిలో పెట్టుబడులను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. విశాఖపట్నం, అరకు లోయ, రాజమహేంద్రవరం, అమరావతి, శ్రీశైలం, గండికోట, తిరుపతిలను ఏడు ప్రధాన పర్యాటక హబ్‌లుగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఆధ్యాత్మికం, తీరప్రాంతం (కోస్టల్), పర్యావరణం (ఎకో), బౌద్ధ వారసత్వం, గ్రామీణ సంస్కృతి కలగలిసిన అరుదైన పర్యాటక అనుభూతి ఆంధ్రప్రదేశ్ సొంతమని పేర్కొన్నారు. తిరుపతి, శ్రీశైలం వంటి దివ్యక్షేత్రాల నుండి అరకు లోయ అందాలు, గండికోట గ్రాండ్ కాన్యన్, బెలుం గుహల వరకు ఎన్నో అద్భుతాలు రాష్ట్రంలో ఉన్నాయన్నారు. పర్యాటక రంగం కేవలం పెద్ద నగరాలకే పరిమితం కాకుండా గ్రామాలు, తీరప్రాంతాలు, గిరిజన ప్రాంతాల వరకు విస్తరించి మహిళలకు, యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పిస్తుందని, స్థానిక వంటకాలు మరియు చేతివృత్తులకు ప్రాచుర్యం తెస్తుందని మంత్రి దుర్గేష్ నొక్కి చెప్పారు. అమరావతి, నాగార్జునకొండ, తొట్లకొండ, బొజ్జన్నకొండ వంటి బౌద్ధ వారసత్వ ప్రదేశాలతో పాటు విజయవాడ, శ్రీకాళహస్తి క్షేత్రాలను, కోనసీమ గ్రామీణ పర్యాటకాన్ని, మారేడుమిల్లి, కోరింగ వంటి పర్యావరణ పర్యాటక కేంద్రాల ప్రాధాన్యతను మంత్రి వివరించారు. ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక గుర్తింపు తెచ్చిన కలంకారీ కళలు, కొండపల్లి బొమ్మలు, ఏటికొప్పాక బొమ్మలు, ఉప్పాడ-ధర్మవరం చేనేత వస్త్రాలు మరియు అరకు కాఫీ వంటి విశిష్ట ఉత్పత్తులను టూరిజం ప్యాకేజీలలో భాగం చేయాలని కోరారు. పర్యాటకులు ఏపీని కేవలం చూడటమే కాదు... ఇక్కడి సంస్కృతిని అనుభవించేలా చేయాలన్నారు. పర్యాటకులు ఎక్కువ రోజులు బస చేసేలా, ఎక్కువ ఖర్చు పెట్టేలా సరికొత్త హోమ్‌స్టేలు, ఎకో-లాడ్జ్‌లు, కారవాన్ టూరిజం మరియు అడ్వెంచర్ టూరిజం వంటి మౌలిక వసతులను వేగంగా అభివృద్ధి చేస్తున్నట్లు వెల్లడించారు.

ఈ సమావేశంలో పర్యాటక శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అజయ్ జైన్, ఎడిటిఓఐ జాతీయ అధ్యక్షుడు వేద్ ఖన్నా, సంస్థ ముఖ్య ప్రతినిధులు, దేశంలోని వివిధ రాష్ట్రాల చాప్టర్ల ఛైర్మన్లు, పర్యాటక, హోటల్ రంగ ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎటపాక మండలం గొల్లగూడెం వద్ద తీవ్ర విషాదం

### చేపలవేటకు వెళ్లిన ఐదుగురు మృతి

**పోలవరం,**

ఎటపాక మండలం గొల్లగూడెం వద్ద తీవ్ర విషాదం చోటుచేసుకుంది. గోదావరిలో చేపల వేటకు వెళ్లి ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. మృతిచెందిన వారిని ఊకె సుశీల(37), ఊకె లక్ష్మి(37), తుర్రం భారతి(40), భాసుబోయిన బాలరాజు (38), ఊకె రమేశ్ (38)గా పోలీసులు గుర్తించారు. వారంతా గొమ్ము కొత్తగూడెం గ్రామ వాసులుగా వెల్లడించారు. బాధితులంతా చేపలు పట్టేందుకు గోదావరి నదిలోకి వెళ్లారు. అయితే, ప్రమాదవశాత్తూ వారంతా గల్లంతయ్యారు. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు.. స్థానికుల సహాయంతో గల్లంతైన వారి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. చివరికి వారిని విగతజీవులుగా బయటకు తీశారు. ఈ ఘటనతో గొమ్ము కొత్తగూడెంలో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి. బాధిత కుటుంబాల సభ్యులు ఘటనా స్థలానికి చేరుకుని కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

# ఐదుగురు మృతి ఘటనపై దిగ్భ్రాంతి

### డిప్యూటి సిఎం పవన్, హోంమంత్రి అనిత సంతాపం

**అమరావతి,**

పోలవరం జిల్లా ఏటపాక మండల పరిధిలోని గొల్లగూడెం వద్ద గోదావరి నదిలో చేపల వేటకు వెళ్లి ఐదుగురు మృతి చెందిన ఘటన దిగ్భ్రాంతి కలిగించిందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. పోలవరం జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను తెలుసుకున్నట్లు చెప్పారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం తరఫున అవసరమైన సహాయ సహకారాలు అందించాలని అధికారులకు దిశానిర్దేశర చేశామని పవన్ కల్యాణ్ వెల్లడించారు. గోదావరి నదిలో ఐదుగురు మృతి చెందిన ఘటనపై హోంమంత్రి వంగలపూడి అనిత తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఘటనపై జిల్లా కలెక్టర్, ఎస్పీతో ఫోన్‌లో మాట్లాడి పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రమాదానికి దారితీసిన పరిస్థితులపై సమగ్ర దర్యాప్తు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. మృతిచెందిన ఐదుగురి కుటుంబాలకు హోంమంత్రి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. బాధిత కుటుంబాలకు తక్షణ సహాయ చర్యలు అందేలా చూడాలని జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించారు. మృతుల ఆత్మలకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం ప్రసాదించాలని హోంమంత్రి వంగలపూడి అనిత ఆకాంక్షించారు.

# గోదావరి నదిలో వేటకెళ్లి ఐదుగురు మృతిపై సీఎం చంద్రబాబు విచారం

**అమరావతి,**

పోలవరం జిల్లా ఎటపాక మండలం గొల్లగూడెం వద్ద గోదావరి నదిలో ఐదుగురు మృతి చెందిన ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. గోదావరి నదిలో చేపల వేటకు వెళ్లి ఐదుగురు గల్లంతయ్యారన్న విషయంపై ముఖ్యమంత్రి అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. గొమ్ముకొత్తగూడెంనకు చెందిన తుర్రం భారతి, ఊకే సుశీల, ఊకే లక్ష్మి, బాసిబోయిన బాలరాజు, ఊకే రమేష్ అనే ఐదుగురు వేటకు వెళ్లి మృత్యువాత పడినట్లు అధికారులు సీఎంకు వివరించారు. మృతుల కుటుంబాలకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని అధికారులను ఆదేశించారు. ఐదుగురు మృతి చెందిన ఘటనపై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ విచారం వ్యక్తం చేశారు. దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. పోలవరం జిల్లా కలెక్టర్ తో మాట్లాడి ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను తెలుసుకున్నారు.

PRGI NO: TGTEL/25/A5314
అర్జున్ సమాచారం
www.arjunsamaachaaram.in
తెలుగు దినపత్రిక
ఎడిటర్ : లింగం రాజయ్య
బ్యూరో చీఫ్ : గిరవెన రాకేష్

# సంపాదకీయం...

## ఉద్యమాలపై మోడీ మొండివైఖరి

ప్రజా ఉద్యమాలంటే గిట్టని పాలక వర్గాలు వాటిని భగ్నం చేయడానికి ఎన్నో ప్రయత్నాలు చేస్తుంటారు. ముఖ్యంగా మోడీ ప్రభుత్వం ఎంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందో గత కొన్నేళ్లుగా మనం చూస్తున్నదే. రైతు ఉద్యమాల నుంచి మణిపూర్ ఆందోళనలు, నేపాల్ జెన్‌జీ ఉద్యమాలు ఇవన్నీ పాలకవర్గాల నిరంకుశ విధానాలకు ప్రత్యక్ష సాక్షాలు. అదే విధంగా వైద్య విద్య జాతీయ ప్రవేశ పరీక్ష పత్రం పదేపదే లీక్ కావడం, ఒకరి మార్క్‌షీటుకు బదులు మరొకరి షీటు ఆధారంగా మార్కులు వేయడం ఇవన్నీ భావితరాలను తీవ్ర నిస్పృహ లోకి నెట్టేయడంతో సంబంధిత అభ్యర్థులు కొంతమంది ఆత్మహత్య చేసుకునే దుస్థితి ఏర్పడింది. ఈనేపథ్యంలో మొత్తం విద్యావ్యవస్థనే మార్చాలని, బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యామంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలని, మృతులైన విద్యార్థుల కుటుంబాలకు ప్రభుత్వం సానుభూతి ప్రకటిస్తూ నష్టపరిహారం చెల్లించాలని తదితర డిమాండ్లతో కాక్రోచ్ జనతా పార్టీ (సిజెపి) గత నెల 6 నుంచి ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద ఆందోళన చేస్తోంది వాంగ్‌చుక్ సుమారు 10 కిలోల బరువు తగ్గి చాలా బలహీనం అయ్యారు. దీక్షను విరమించాలని వైద్యులు హెచ్చరించినా ఆయన ఖాతరు చేయడం లేదు. కొంతమంది నాయకులు, సంస్థలు ఈ ప్రభుత్వం మొండిదని, ఎన్ని దీక్షలు చేసినా చలించదని అందుకని దీక్ష విరమింప చేయడమే ఆరోగ్యానికి మేలని హితవు పలకగా, తాను దీక్ష విరమిస్తే ప్రభుత్వాలకు జవాబుదా రీతనం అవసరం లేదన్న అభిప్రాయం కలగదా? అని వాంగ్‌చుక్ ప్రశ్నించడం గమనార్హం. ఈనెల 20న చేపట్టనున్న పార్లమెంట్ మార్చ్ వరకు తాను ప్రాణాలతోనే ఉంటానని, ఒకవేళ అది సాధ్యం కాకపోతే ఆత్మగా అయినా సరే తిరిగి వస్తానని వాంగ్‌చుక్ స్పష్టం చేయడం ఆయన మనోబలాన్ని తెలియజేస్తుంది. ఈ సందర్భంగా 'దేశంకోసం ప్రాణాలర్పించిన వారికి మరణమే ఉండదు. ఆదర్శాల రూపంలో వారు బతికే ఉంటారు. మనుషులను చంపగలరేమో కానీ వారి ఆలోచనలను మాత్రం చంపలేరు. ఆలోచనల ద్వారా ప్రజల్లో తీసుకు వచ్చిన చైతన్యాన్ని, దాని వల్ల వచ్చిన విప్లవాన్ని ఎవరూ అణచివేయలేరు' అని భగత్‌సింగ్ చెప్పిన మాటలు గుర్తుతెచ్చుకోవాలి. వాంగ్‌చుక్ సామాన్య వ్యక్తి కాదు. ఒక రాజకీయ పార్టీ నాయకుడు కాదు. పర్యావరణమే పరమహితంగా ఉద్యమాలు చేపట్టి అంతర్జాతీయ గుర్తింపు పొందిన ప్రముఖులు. అటువంటి ఉద్యమనేత ఢిల్లీ నడిబొడ్డున నిరాహార దీక్ష సాగిస్తుంటే కేంద్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు చూస్తోంది. నిరుద్యోగ యువతను బొద్దింకలు (కాక్రోచ్)తో పోలుస్తూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్ మిశ్రా చేసిన వ్యాఖ్యలపై తీవ్ర రాద్ధాంతం జరిగి అభిజిత్ దిప్కే నేతృత్వంలో కాక్రోచ్ జనతా పార్టీ ఆఫ్ ఇండియా (సిజెపిఐ) ఏర్పడి సంచలనం కలిగిస్తున్న సంగతి తెలిసిందే. రెండు రోజుల్లోనే సిజెపి సోషల్ మీడియాకు రెండు కోట్ల మంది ఫాలోయర్లు చేరారంటే సిజెపి బలాన్ని తక్కువ అంచనా వేయలేం. వీరు వైరస్ లాంటివారని, తుక్డేతుక్డే గ్యాంగ్ అని, వీరి వెనుక విదేశీ శక్తులున్నాయని బిజెపి ప్రచారం చేయడం ఎంతవరకు సమంజసం? బలవంతమైన సర్పం చలిచీమల చేత చిక్కి చావదె సుమతీ అని సుమతీ శతకకారుడు చెప్పినట్టు కాక్రోచ్‌ల బలం పెరిగి పోరాటం తీవ్ర రూపం దాల్చితే ప్రభుత్వాలు ఏమవుతాయో ఆలోచించుకోవాలి. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన దగ్గర నుంచి ప్రజా ఉద్యమాలను అణగదొక్కడం పాలక వర్గాలకు సహజంగా వచ్చిన ప్రావీణ్యం. స్వాతంత్ర్యం సిద్ధించిన ఐదేళ్లకు గాంధేయవాది పొట్టిశ్రీరాములు ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం 58 రోజులపాటు ఆమరణ దీక్ష చేస్తేనే కానీ రాష్ట్రం సిద్ధించలేదు. ఆయన చనిపోయిన నాలుగు రోజుల తరువాత అప్పటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ బలవంతంగా ఆంధ్ర రాష్ట్రాన్ని ప్రకటించారు. 2021లో కేంద్రం తీసుకువచ్చిన మూడు వ్యవసాయ చట్టాలను వ్యతిరేకిస్తూ భారతీయ కిసాన్ యూనియన్ నాయకత్వంలో దేశవ్యాప్తంగా 40 రైతు సంఘాల మద్దతుతో మూడు లక్షల మంది రైతులు ఢిల్లీ సరిహద్దుల్లో సాగిన ఉద్యమం సంగతి తెలిసిందే.

## మహిళల్లో కొలెస్ట్రాల్ సమస్యలు...

హైదరాబాద్, జూలై 20. (అర్జున్ సమాచారం ప్రతినిధి )

భారతీయుల ఆరోగ్యంపై ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్-ఇండియా డయాబెటిస్ (ఐసీఎంఆర్-×చీణ×ూదీ) నిర్వహించిన జాతీయ స్థాయి అధ్యయనంలో అత్యంత ఆందోళనకరమైన విషయాలు వెలుగులోకి వచ్చాయి. దేశంలో ప్రతి 10 మంది వయోజనుల్లో దాదాపు 9 మంది (87.3 శాతం) ఏదో ఒక రకమైన 'డైస్లిపిడెమియా'తో బాధపడుతున్నారని ఈ సర్వే తేల్చింది. డైస్లిపిడెమియా అంటే రక్తంలో కొవ్వుల (లిపిడ్స్) నిష్పత్తి అసాధారణంగా ఉండటం. సాధారణ భాషలో చెప్పాలంటే.. చెడు కొలెస్ట్రాల్ (ఎల్‌డీఎల్) లేదా ట్రైగ్లిజరైడ్స్ ఎక్కువగా ఉండటం, మంచి కొలెస్ట్రాల్ ( హెచ్‌డీఎల్) తక్కువగా ఉండటం. ఇది గుండె జబ్బులు, గుండెపోటు, పక్షవాతం వంటి తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు ప్రధాన కారణమవుతుంది. ప్రఖ్యాత 'జర్నల్ ఆఫ్ క్లినికల్ లిపిడాలజీ'లో ప్రచురితమైన ఈ అధ్యయనం కోసం దేశవ్యాప్తంగా 23,665 మంది నుంచి శాంపిల్స్ సేకరించి విశ్లేషించారు. ఈ సర్వే ఫలితాలు కొలెస్ట్రాల్ సమస్య అనేది కొద్దిమందికి మాత్రమే పరిమితమైనది కాదని, ఇది దేశవ్యాప్తంగా సర్వసాధారణ ఆరోగ్య సమస్యగా మారిపోయిందని స్పష్టం చేశాయి.



### పట్టణం, పల్లె తేడా లేదు.. మహిళల్లోనే ఎక్కువ

ఈ అధ్యయనంలో మరికొన్ని కీలక విషయాలు వెల్లడయ్యాయి. కొలెస్ట్రాల్ సమస్య కేవలం పట్టణ ప్రాంతాలకే పరిమితం కాలేదు. పట్టణాల్లో 89 శాతం మంది ఈ సమస్యతో బాధపడుతుంటే, గ్రామీణ ప్రాంతాల్లోనూ 86.5 శాతం మంది దీని బారిన పడ్డారు. అంటే, జీవనశైలితో సంబంధం లేకుండా ఈ ముప్పు విస్తరిస్తోందని అర్థమవుతోంది. ఇక లింగాల వారీగా చూస్తే, పురుషుల (83.5 శాతం) కంటే మహిళల్లోనే (91.1 శాతం) ఈ సమస్య తీవ్రత ఎక్కువగా ఉన్నట్లు గుర్తించారు. భారతీయుల్లో అత్యంత సాధారణంగా కనిపించే సమస్య మంచి కొలెస్ట్రాల్ ( హెచ్‌డీఎల్-సీ) తక్కువగా ఉండటమేనని, జనాభాలో 66.8 శాతం మంది ఈ సమస్యతో బాధపడుతున్నారని నివేదిక పేర్కొంది. అధ్యయనంలో అత్యంత ఆందోళన కలిగించే అంశం యువతపై దీని ప్రభావం. పాశ్చాత్య దేశాల్లో 50-60 ఏళ్ల వయసులో కొలెస్ట్రాల్ సమస్యలు తీవ్రమవుతుండగా, భారతదేశంలో కేవలం 30-39 ఏళ్ల వయసులోనే ఇది గరిష్ఠ స్థాయికి చేరుకుంటోంది. అంటే, దేశానికి కీలకమైన యువత, పనిచేసే వయసులోనే గుండె జబ్బుల ముప్పును ఎదుర్కొంటున్నారని ఇది హెచ్చరిస్తోంది.

### ఆరోగ్యంగా ఉన్నామనే భ్రమ వద్దు

ఈ సర్వేలో మరో షాకింగ్ విషయం బయటపడింది. ఎలాంటి డయాబెటిస్, అధిక రక్తపోటు, ఊబకాయం లేని, ఆరోగ్యంగా ఉన్నామని భావించే వారిలో కూడా 40 శాతం మందికి అసాధారణ లిపిడ్ ప్రొఫైల్ ఉన్నట్లు తేలింది. దీన్నిబట్టి, పైకి ఆరోగ్యంగా కనిపించినంత మాత్రాన గుండె జబ్బుల ముప్పు లేదని భావించడానికి వీల్లేదని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. మధుమేహం, ఊబకాయం ఉన్నవారిలో ఈ ముప్పు మరింత ఎక్కువగా ఉందని కూడా అధ్యయనం పేర్కొంది. కేవలం ప్రమాదంలో ఉన్నవారికి మాత్రమే కాకుండా, చిన్న వయసు నుంచే అందరికీ లిపిడ్ ప్రొఫైల్ పరీక్షలు తప్పనిసరిగా చేయాల్సిన అవసరం ఉందని ఈ అధ్యయనం గట్టిగా సిఫార్సు చేస్తోంది. రెగ్యులర్‌గా కొలెస్ట్రాల్ స్థాయిలను చెక్ చేసుకోవడం ద్వారా ముప్పును ముందుగానే గుర్తించి, జీవనశైలి మార్పులు, అవసరమైన చికిత్సతో తీవ్రమైన గుండె జబ్బుల నుంచి తమను తాము కాపాడుకోవచ్చని వైద్య నిపుణులు

## ఆరెపల్లి ఘనంగా న్యాయ విజ్ఞాన సదస్సు

### హాజరైన చెన్నూరు కోర్టు జడ్జి పార్వతపు రవి

భీమారం (మంచిర్యాల),అర్జున్ సమాచారం, జూలై 20:

భీమారం మండలోని ఆరెపల్లి గ్రామ పంచాయతీ భవనంలో ఉచిత న్యాయ సలహా మరియు అవగాహన సదస్సు (న్యాయ విజ్ఞాన సదస్సు) అత్యంత విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చెన్నూరు కోర్టు గౌరవనీయులైన జడ్జి శ్రీ పార్వతపు రవి హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంత ప్రజలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, చిన్న చిన్న వివాదాలను కోర్టుల చుట్టూ తిరగకుండా రాజీ మార్గాల ద్వారా పరిష్కరించుకోవడానికి న్యాయ సేవా అధికార సంస్థ అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. చట్టం ముందు అందరూ సమానులేనని, ప్రతి ఒక్కరికీ న్యాయ సహాయం పొందే హక్కు ఉందని ఆయన స్పష్టం చేశారు. ఈ సదస్సులో చెన్నూరు బార్ అసోసియేషన్ న్యాయవాది కాగితపు మహేష్, బండారి శ్రీనివాస్, పున్నం, ప్రభాకర్, సంజీవ్ తదితరులు పాల్గొని ప్రజలకు వివిధ చట్టాలు, మహిళా రక్షణ చట్టాలు, భూ వివాదాల పరిష్కారాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో భీమారం సబ్ ఇన్స్పెక్టర్ (ఎస్.ఐ)ఏ. రాజేందర్ పాల్గొని గ్రామంలో శాంతిభద్రతల పరిరక్షణకు, నేరాల నియంత్రణకు ప్రజలు పోలీసు శాఖకు సహకరించాలని కోరారు. అరేపల్లి గ్రామ సర్పంచ్ ఆకుదారి వీరయ్య మాట్లాడుతూ తమ గ్రామంలో ఇలాంటి న్యాయ అవగాహన సదస్సును ఏర్పాటు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సదస్సులో గ్రామ పంచాయతీ సిబ్బంది, వార్డు సభ్యులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమకున్న న్యాయపరమైన సందేహాలను నివృత్తి చేసుకున్నారు.



అర్జున్ సమాచారం
www.arjunsamaachaaram.in
తెలుగు దినపత్రిక

# ఆట



## మైదానంలో తీవ్ర ఉద్రిక్తత అర్జెంటీనా ప్లేయర్

### తలపై కొట్టిన ఇంగ్లాండ్ స్టార్

ఫిఫా వరల్డ్ కప్ 2026 రెండో సెమీఫైనల్ మ్యాచ్ ముగిసిన తర్వాత మైదానంలో ఊహించని షాకింగ్ డ్రామా నడిచింది. అర్జెంటీనా చేతిలో 2-1 తేడాతో ఇంగ్లాండ్ ఘోర పరాజయం పాలై టోర్నీ నుంచి నిష్క్రమించింది. అయితే, రెఫరీ ఫైనల్ విజిల్ వేసిన వెంటనే, మ్యాచ్‌ను గెలిచిన ఆనందంలో అర్జెంటీనా ఆటగాళ్లు సంబరాలు చేసుకుంటుండగా, ఇంగ్లాండ్ స్టార్ మిడ్‌ఫీల్డర్ జూడ్ బెల్లింగ్‌హామ్ తీవ్ర అసహనానికి గురయ్యాడు. ఓటమి భారంతో కోపంతో ఊగిపోయిన బెల్లింగ్‌హామ్, ఒక అర్జెంటీనా ఆటగాడి వద్దకు వెళ్లి అతడి తలపై కొట్టాడు. దీంతో మైదానంలో ఒక్కసారిగా ఉత్కంఠ, ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. నిజానికి మ్యాచ్ చివరి నిమిషం వరకు ఇరు జట్ల ఆటగాళ్ల మధ్య తీవ్రమైన పోటీ నడిచింది. చివరి నిమిషాల్లో కమ్ బ్యాక్ ఇచ్చిన అర్జెంటీనా.. వరుసగా రెండోసారి ఫైనల్ చేరింది. దీంతో ఇంగ్లాండ్ ఆటగాళ్లు తీవ్ర ఒత్తిడి, నిరాశకు గురయ్యారు. మ్యాచ్ ముగిశాక అర్జెంటీనా ఆటగాళ్ల సంబరాలు స్లెడ్జింగ్ బెల్లింగ్‌హామ్‌కు తీవ్ర ఆగ్రహాన్ని తెప్పించినట్లు తెలుస్తోంది. దీంతో సహనం కోల్పోయిన జూడ్.. అర్జెంటీనా ఆటగాడు బార్కో తలపై కొట్టాడు. బార్కో ఏదో అన్న తర్వాతే జూడ్.. కొట్టినట్లు తెలుస్తోంది. ఇది జరిగిన వెంటనే అర్జెంటీనా ఆటగాళ్లు వెంటనే బెల్లింగ్‌హామ్‌ను చుట్టుముట్టారు. దాంతో ఇరు జట్ల ఆటగాళ్ల మధ్య పెద్ద ఎత్తున తోపులాట, వాగ్వాదం చోటుచేసుకుంది. మైదానంలో వాతావరణం మరింత వేడెక్కడంతో వెంటనే మిగతా ఆటగాళ్లు.. కగలజేసుకుని, ఇద్దరికీ సర్ది చెప్పారు. ఇక ఇదే మ్యాచులో మెస్సీతోనూ ఓ దశలో ఇంగ్లాండ్ స్టార్ బెల్లింగ్‌హామ్ వాగ్వాదానికి దిగాడు. క్రికెట్‌లో భారత్, పాక్ మ్యాచ్ అంటే ఎంత క్రేజ్ ఉంటుందో.. ఫిఫా ప్రపంచకప్‌లోనూ అర్జెంటీనా, ఇంగ్లాండ్ మ్యాచ్‌కు అంతే క్రేజ్ ఉంది. ఫాక్ లాండ్ దీవుల కోసం 1982లో ఈ రెండు దేశాల మధ్య సుమారు 74 రోజుల పాటు ఘర్షణ జరిగింది. ఇంగ్లాండ్ పైచేయి సాధించడంతో.. అర్జెంటీనా సంధి కుదుర్చుకుంది. ఈ ఘర్షణల్లో ఇరు దేశాలకు చెందిన సుమారు 900 మంది సైనికులు ప్రాణాలు కోల్పోయారు. ఇది గుర్తుపెట్టుకున్న అర్జెంటీనా ఆటగాళ్లు మ్యాచ్ తర్వాత 'ఫాక్ లాండ్స్ అర్జెంటీనాదే' అని రాసి ఉన్న బ్యానర్‌ను ప్రదర్శించడం గమనార్హం. దీంతో ఈ విషయంపై ఇప్పటికీ రెండు దేశాల మధ్య వైరం కొనసాగుతోందని స్పష్టమైంది.

## పాకిస్థాన్ ఖాతాలో చెత్త రికార్డు!

క్రికెట్ మైదానంలో సున్నా పరుగులకే వెనుదిరగడం ఏ బ్యాటర్‌కైనా అత్యంత నిరాశపరిచే, ఇబ్బందికరమైన క్షణం. ఒకే వన్డే మ్యాచ్‌లో ఒకరిద్దరు ఘోరంగా వైఫల్యం చెందితేనే జట్టు తీవ్ర ఒత్తిడిలోకి వెళ్తుంది. అలాంటిది ఒకే ఇన్నింగ్స్‌లో ఏకంగా ఆరుగురు బ్యాటర్లు కనీసం పరుగుల ఖాతా తెరవకుండానే పెవిలియన్ చేరితే ఆ జట్టు పరిస్థితి అత్యంత ఘోరంగా మారుతుంది. వన్డే క్రికెట్ సుదీర్ఘ చరిత్రలో ఇలాంటి అవమానకరమైన రికార్డు ఇప్పటివరకు కేవలం ఆరు సార్లు మాత్రమే ప్రపంచ వ్యాప్తంగా నమోదైంది. ఈ అపఖ్యాతిని, అవాంఛిత రికార్డులను మూటగట్టుకున్న జట్లలో క్రికెట్ చరిత్ర కలిగిన పాకిస్థాన్ జట్టు అగ్రస్థానంలో నిలిచింది. ఒకే వన్డే ఇన్నింగ్స్‌లో అత్యధికంగా ఆరుగురు ఆటగాళ్లు డకౌట్ అయిన ఘోరమైన రికార్డును పాక్ క్రికెట్ జట్టు చరిత్రలో మూడు సార్లు నమోదు చేయడం విశేషం. ఈ అనామక జాబితాలో పాకిస్థాన్‌తో పాటు దక్షిణాఫ్రికా, జింబాబ్వే, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) జట్లు కూడా ఒక్కోసారి ఈ అత్యంత ఘోరమైన అవమానాన్ని చవిచూశాయి. ఈ అవమానకరమైన ప్రయాణాన్ని పాకిస్థాన్ జట్టు 1987 మే 25న ఇంగ్లాండ్‌తో బర్మింగ్‌హామ్ వేదికగా జరిగిన మ్యాచ్‌తో ఆరంభించింది. బర్మింగ్‌హామ్ వన్డేలో పాక్ జట్టులో ఆరుగురు ఆటగాళ్లు ఖాతా తెరవకుండానే ఔటయ్యారు. అయితే ఆరుగురు డకౌట్ అయినా ఆ మ్యాచ్‌లో పాక్ జట్టు 9 వికెట్ల నష్టానికి 213 పరుగులు సాధించడం విశేషం. ఆ తర్వాత 1993 ఫిబ్రవరి 25న కేప్‌టౌన్‌లో కేవలం 43 పరుగులకే కుప్పకూలిన మ్యాచ్‌లోనూ పాకిస్థాన్‌కు చెందిన ఆరుగురు బ్యాటర్లు సున్నా పరుగులకే వెనుదిరిగి మరోసారి ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచారు. ఆ తర్వాత కాలంలో కూడా పాకిస్థాన్ బ్యాటింగ్ లైనప్ తన సంప్రదాయాన్ని కొనసాగిస్తూ 2012 జూన్ 16న కొలంబో వేదికగా శ్రీలంకతో జరిగిన వన్డే మ్యాచ్‌లో మూడోసారి ఈ ఘోర పతనాన్ని చవిచూసింది. లంక నిర్దేశించిన లక్ష్య ఛేదనలో పాక్ జట్టు 199 పరుగులు చేసింది. అయినప్పటికీ ఈ ఇన్నింగ్స్‌లో కూడా ఆరుగురు ఆటగాళ్లు డకౌట్ కావడంతో వన్డేల చరిత్రలోనే అత్యధికంగా మూడు సార్లు ఈ దారుణమైన రికార్డును మూటగట్టుకున్న ఏకైక జట్టుగా పాకిస్థాన్ నిలిచింది. పాకిస్థాన్ కాకుండా ఇతర ప్రధాన దేశాల్లో బలమైన జట్టుగా పేరున్న దక్షిణాఫ్రికా కూడా ఈ చెత్త రికార్డును నమోదు చేసింది. 2002 జనవరి 22న సిడ్నీ వేదికగా ఆస్ట్రేలియా చేతిలో జరిగిన మ్యాచ్‌లో ప్రొటీస్ జట్టు 106 పరుగులకే ఆలౌట్ కాగా..ఏకంగా ఆరుగురు బ్యాటర్లు సున్నాకే వెనుదిరిగారు. అనంతరం 2008 నవంబర్ 20న హరారే వేదికగా శ్రీలంకతో జరిగిన వన్డేలో జింబాబ్వే బ్యాటర్లు కూడా ఇదే తప్పును పునరావృతం చేస్తూ నిరాశపరిచారు. ఆ జట్టు కూడా కేవలం 127 పరుగులకే పరిమితం కాగా.. ఆరుగురు ఆటగాళ్లు సున్నా పరుగులతో డకౌట్‌గా వెనుదిరిగారు. ఈ చెత్త రికార్డు కలిగిన జట్ల జాబితాలోకి ఇటీవల యూఏఈ (యూనైటెడ్ అరబ్ ఎమిరేట్స్) సరికొత్తగా వచ్చి చేరింది. 2024 నవంబర్ 7న అల్ అమీరత్ వేదికగా ఒమన్‌తో జరిగిన మ్యాచ్‌లో యూఏఈ ఘోర బ్యాటింగ్ వైఫల్యాన్ని చూపించింది. ఈ ముఖాముఖి పోరులో కేవలం 78 పరుగులకే ఆలౌట్ అయిన యూఏఈ జట్టులో సరిగ్గా ఆరుగురు బ్యాటర్లు సున్నా పరుగులకే పెవిలియన్ చేరి ఈ ఘోరమైన రికార్డుల క్లబ్‌లో తమ స్థానాన్ని స్థిరపరుచుకున్నారు. అర్థం చేసుకోవచ్చు. వన్డే క్రికెట్ చరిత్రను పరిశీలిస్తే ఇలాంటి అవమానకర ఫలితాలు కేవలం ఒక సాధారణ పరాజయంగా మాత్రమే మిగిలిపోవు.



## హెడ్ కోచ్ పదవికి హెన్రీచ్ మలాన్ రాజీనామా

టీ20 సిరీస్‌లో భారత్‌ను క్లీన్ స్వీప్ చేసి చరిత్రాత్మకమైన విజయం సాధించిన కొద్ది గంటల్లోనే ఐర్లాండ్ క్రికెట్ జట్టులో భారీ మార్పులు జరిగాయి. ఆ జట్టు హెచ్ కోచ్ హెన్రీచ్ మలాన్ కోచ్ పదవికి రాజీనామా చేస్తూ సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఈ రాజీనామా తక్షణమే అమల్లోకి వస్తుందని పేర్కొన్నారు. అయితే ఈ నిర్ణయానికి గల కారణాలు మాత్రం తెలియాల్సి ఉంది. ఏదేమైనా భారత్?లాంటి బలమైన జట్టును 2-0తో క్లీన్ స్వీప్ చేసిన అనంతరం హెడ్ కోచ్ తన పదవికి రాజీనామా చేయడం మాత్రం క్రీడా వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. కాగా, రీసెంట్?గా భారత్ శ్రేయస్ అయ్యర్ కెప్టెన్సీలో ఐర్లాండ్ పర్యటనకు వెళ్లింది. ఈ టూర్?లో రెండు మ్యాచ్? టీ20 సిరీస్? ఆడింది. అయితే పసికూన ఐర్లాండ్ జట్టు తమ సొంతగడ్డపై వరల్డ్ ఛాంపియన్స్ భారత్?ను వరుసగా రెండు టీ20 మ్యాచ్?ల్లోనూ ఓడించి సరికొత్త చరిత్ర సృష్టించింది. క్రికెట్?లో ఫార్మాట్‌లోనైనా భారత్‌పై ఐర్లాండ్‌కు ఇదే తొలి సిరీస్ విజయం కావడం విశేషం. ఈ సిరీస్?లో శుక్రవారం జరిగిన తొలి మ్యాచ్‌లో భారత్ 34 పరుగులు తేడాతో ఓడిపోయింది. ఇక ఆదివారం జరిగిన రెండో టీ20లో ఒక్క పరుగు స్వల్ప తేడాతో పరాజయం పాలైంది.

# వరద కాలువ లో నీరు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న రైతుల కోసం జీవన్ రెడ్డి



**జగిత్యాల ప్రతినిధి జులై 20:: అర్జున్ సమాచారం**

ఎక్కడికి అక్కడ పోలీస్ లు అక్రమ అరెస్ట్ వరద కాలువ లో నీరు కోసం వవసాయం లేక రైతులకు గోస పడుతున్నారని ప్రశ్నించే గోతును అక్రమంగా అరెస్ట్ నూకపెల్లి వరద కాలువ వద్దా జరిగిన సంఘటన

# ఉపాధ్యాయ సమస్య ల కోసం ధర్నా




**జగిత్యాల ప్రతినిధి :: జులై 20 అర్జున్ సమాచారం**

పట్టణంలో విద్యారంగం ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం పై తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(ఝఖూఖూ) జగిత్యాల జిల్లా శాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో పాల్గొని వారికి సంఘీభావం తెలియజేసిన జగిత్యాల జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ గారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... లి ఆనాడు తెలంగాణ రాష్ట్ర సాధనలో ఉపాధ్యాయుల పాత్ర చాలా కీలకమని అన్నారు. లి సాధించుకున్న తెలంగాణలో మళ్లీ ఉపాధ్యాయుల హక్కుల కోసం పోరాటం చేయాల్సి వస్తుందని అన్నారు. లి నాలుగు గోడల మధ్యలో విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దాల్సిన ఉపాధ్యాయులు ఈరోజు రోడ్డుపై ఎక్కి వారి హక్కుల కోసం ధర్నా చేస్తున్నారు అంటే సాధించుకున్న తెలంగాణలో నే మనం ఉన్నామా అని అనిపిస్తుందని అన్నారు. లి ఎన్నికల సమయంలో ఉపాధ్యాయుల ఓట్లు కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉపాధ్యాయులను మభ్యపెట్టి అనేక హామీలు ఇచ్చారని అన్నారు. లి గద్దెనెక్కిన తర్వాత ఇచ్చిన హామీలు మర్చిపోయి ఉపాధ్యాయులను రోడ్డుపైకి తీసుకొచ్చేన ఘనత ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నది అని అన్నారు. లి 51% పి ఆర్ సి ని తెప్పించుకొని వెంటనే ఫిట్మెంట్ విడుదల చేయాలని అన్నారు లి పెండింగ్ లో ఉన్న ఆర్డిఏ లను వెంటనే చెల్లించి మరియు పెండింగ్లో ఉన్న బిల్లులను కూడా చెల్లించాలని డిమాండ్ చేశారు. లి 2003 డిఎస్సి ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయడంతో పాటు సిపిఎఫ్ ను రద్దు చేసి ఓపిఎఫ్ ను అమలు చేయాలని అన్నారు. లి జిల్లా కలెక్టర్ గారు వెంటనే స్పందించి ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి వెంటనే తీసుకెళ్లి పరిష్కరించాలని అన్నారు. కెసిఆర్ గారు 73%పీఆర్సీ ఇచ్చిన ఉపాధ్యాయులను గొప్పగా గౌరవించారన్నారు. లి ఉపాధ్యాయులకు ఎలాంటి సమస్యలు లేనప్పుడే విద్యార్థులను సమాజానికి ఉపయోగపడే విధంగా తీర్చిదిద్దుతారని అన్నారు. లి ఉపాధ్యాయులకు బిఆర్ఎస్ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని ప్రభుత్వం వెంటనే స్పందించి వీరి సమస్యలు పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ దీ=ూ పార్టీ అధ్యక్షుడు అయిల్నేని వెంకటేశ్వర్ రావు ఝఖూఖూ సంఘ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ హై కోర్టు న్యాయవాదికి సన్మానం.

**జయశంకర్ భూపాలపల్లి.ప్రతినిధి అర్జున్ సమాచారం, జులై 20.**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం అంబటి పల్లి గ్రామానికి చెందిన ముల్కల రాజయ్య యాదవ్ కుమార్తె. రజిత యాదవ్ న్యాయశాస్త్రం లో ఉత్తీర్ణులు అయి హై కోర్టులో న్యాయవాది గా సభ్యత్వం పొందిన సందర్భంగా సోమవారం అఖిలభారత యాదవ సంఘం కాటారం డివిజన్ అధ్యక్షులు ఆత్మకూరి స్వామి యాదవ్ ఆధ్వర్యంలో రజిత యాదవ్ ను



ఘనంగా సన్మాణించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమములో మలహర్ మండల మాజీ ఎంపీపీ యాదండ్ల రామన్న యాదవ్ కాటారం డివిజన్ ఉపాధ్యక్షులు కొడాలి చిన్న మల్లయ్య యాదవ్ మహాదేవపూర్ మండల మాజీ అధ్యక్షులు కన్నెబోయిన ఐలయ్య యాదవ్ మరియు మరియు సీనియర్ విలేకరి లచ్చన్న యాదవ్ తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలపారు.

# వ్యవసాయానికి పరిశ్రమల తోడ్పాటుతోనే రైతుల ఆదాయం పెరుగుతుంది... డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

**ఖమ్మంలో మరిన్ని అగ్రో ఆధారిత పరిశ్రమలకు ప్రభుత్వం ప్రోత్సాహం**

**విలువ ఆధారిత వ్యవసాయంతో రైతులు ఆర్థికంగా బలోపేతం కావాలి**

**కొణిజెర్లను పారిశ్రామిక మండలంగా తీర్చిదిద్దుతాం**

**రాష్ట్రంలో ఆయిల్ పామ్ సాగు 10 లక్షల ఎకరాలకు విస్తరణే లక్ష్యంలి**

**దేశంలో తొలి సమీకృత ఆయిల్ పామ్ కాంప్లెక్స్**

**ప్రతి 10 వేల ఎకరాలకు ఒక ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ఏర్పాటు లక్ష్యం**

**సీడ్ గార్డెన్‌తో దేశానికే ఖమ్మం కేంద్రంగా మారుతుంది**

**గోద్రెజ్ సమీకృత (ఇంటిగ్రేటెడ్) ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ ఫ్యాక్టరీని ప్రారంభించిన డిప్యూటీ సీఎం**

వ్యవసాయాన్ని పరిశ్రమలతో అనుసంధానం చేసి విలువ ఆధారిత ఉత్పత్తులను ప్రోత్సహించినప్పుడే రైతుల ఆదాయం స్థిరంగా పెరుగుతుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు.ఖమ్మం జిల్లా కొణిజెర్ల మండలం అంజనాపురంలో తెలంగాణ ప్రభుత్వ సహకారంతో నిర్మించిన గోద్రెజ్ సమీకృత (ఇంటిగ్రేటెడ్) ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ ఫ్యాక్టరీని డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క మల్లు, రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, గోద్రెజ్ ఇండస్ట్రీస్ చైర్‌పర్సన్ నాదిర్ బి. గోద్రెజ్, గోద్రెజ్ అగ్రోవెట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ అండ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సునీల్ కటారియా, వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి సురేంద్ర మోహన్, జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్, సిపి సునీల్ దత్, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ లతో కలిసి సోమవారం ఘనంగా ప్రారంభించారు.అనంతరం ఫ్యాక్టరీలోని ఉత్పత్తి విభాగాలు, ఆయిల్ పామ్ గెలల ప్రాసెసింగ్ యూనిట్లు, నాణ్యత నియంత్రణ వ్యవస్థను పరిశీలించి సంస్థ ప్రతినిధులతో మాట్లాడారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో డిప్యూటీ సీఎం శ్రీ భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ ఖమ్మం జిల్లా వ్యవసాయానికి చిరునామాగా నిలిచిందన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఒకప్పుడు హెవీ వాటర్ ప్లాంట్, థర్మల్ పవర్ స్టేషన్, నవభారత్ వంటి పరిశ్రమలు ఉండేవని, జిల్లా పునర్విభజన తర్వాత ప్రస్తుతం ఖమ్మం జిల్లా ప్రధానంగా వ్యవసాయంపైనే ఆధారపడుతోందన్నారు. పాలేరు జలాశయం, నాగార్జునసాగర్ ఎడమ కాలువ, వైరా రిజర్వాయర్ ఈ ప్రాంత రైతాంగానికి జీవనాధారమని పేర్కొన్నారు.రైతుల ఆదాయం పెరగాలంటే సంప్రదాయ పంటలతో పాటు ఆయిల్ పామ్ వంటి అధిక ఆదాయం ఇచ్చే వాణిజ్య పంటల సాగు వైపు మళ్లడం అవసరమన్నారు. ఈ అంశాన్ని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతులకు సమగ్రంగా వివరించారని కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగు చేపట్టే రైతులకు నాలుగు సంవత్సరాల కాలంలో ఎకరాకు సుమారు రూ. 52 వేల వరకు ప్రోత్సాహకాన్ని అందిస్తోందని తెలిపారు. సూపర్ ఎల్‌నినో వంటి ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లోనూ ఆయిల్ పామ్ సాగు నిలకడైన దిగుబడిని అందిస్తుందని చెప్పారు.దేశంలో వంటనూనెల అవసరం ఎక్కువగా ఉన్నదని, దేశీయ ఉత్పత్తి 12 మిలియన్ టన్నులకు మాత్రమే పరిమితమైందన్నారు. ప్రతి సంవత్సరం సుమారు 3 మిలియన్ టన్నుల వంటనూనె దిగుమతుల కోసం రూ.1.5 లక్షల కోట్ల విదేశీ మారక ద్రవ్యం వెచ్చించాల్సి వస్తోందని తెలిపారు. ఈ పరిస్థితిని మార్చేందుకు ఆయిల్ పామ్ సాగు విస్తరణ అత్యంత అవసరమని స్పష్టం చేశారు.1991-92లో అప్పటి ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి హయాంలో ఈ ప్రాంతంలో ఆయిల్ పామ్ సాగుకు శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు. ప్రస్తుతం దేశ వ్యాప్తంగా సుమారు 15 లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు జరుగుతోందని, దేశ అవసరాలకు అనుగుణంగా దానిని 70 లక్షల ఎకరాలకు విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు. 2023లో టన్ను ఆయిల్ పామ్ గెలల ధర రూ.12 వేలుగా ఉండగా ప్రస్తుతం సుమారు రూ.23 వేలకు చేరడం రైతులకు ప్రయోజనకరంగా మారిందన్నారు. వంట నూనెతో పాటు సౌందర్య సాధనాల పరిశ్రమలకు అవసరమైన ముడి పదార్థాలను కూడా ఆయిల్ పామ్ ద్వారా అందించవచ్చని తెలిపారు.ఖమ్మం జిల్లాలో ఈ సమీకృత పరిశ్రమ ఏర్పాటవడం రైతులకు, యువతకు వరంగా నిలుస్తుందని పేర్కొంటూ, ఈ పరిశ్రమ ఏర్పాటుకు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నిరంతరం కృషి చేశారని ప్రత్యేకంగా అభినందించారు. గోద్రెజ్ యాజమాన్యం, స్థానిక ఎమ్మెల్యే రాందాస్ నాయక్, అధికారులు అందరికీ అభినందనలు తెలిపారు.ఈ పరిశ్రమకు అవసరమైన రహదారి మౌళిక సదుపాయాలను టీజీఐఐసీ ద్వారా త్వరలోనే కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఖమ్మం జిల్లాలో మరిన్ని వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు ఏర్పడి రైతులు పండించే పంటలకు స్థానికంగానే విలువ ఆధారిత ఉత్పత్తులు తయారయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆకాంక్షించారు. దీని వల్ల రైతుల ఆదాయం పెరగడంతో పాటు స్థానిక యువతకు విస్తృత ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు.ఈ సమీకృత ప్రాజెక్టులో సీడ్ గార్డెన్, మిల్లింగ్ యూనిట్, రిఫైనరీ వంటి అన్ని సౌకర్యాలు ఒకే ప్రాంగణంలో ఏర్పాటు కావడం విశేషమన్నారు. భవిష్యత్తులో ఆయిల్ పామ్ విత్తనాల కోసం ఇండోనేషియా, మలేషియా వంటి దేశాలపై ఆధారపడాల్సిన అవసరం ఉండదన్నారు. 113 ఎకరాల్లో ఏర్పాటు చేసిన ఈ సమీకృత పరిశ్రమ గంటకు 60 నుంచి 120 టన్నుల గెలలను ప్రాసెస్ చేసే సామర్థ్యాన్ని కలిగి ఉందని తెలిపారు. గోద్రెజ్ సంస్థ విస్తరణకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని, మిర్చి, పత్తి, వరి ఆధారిత పరిశ్రమలను కూడా రాష్ట్రంలో ఏర్పాటు చేయాలని సంస్థను కోరారు.రైతులు వాణిజ్య పంటలు, విలువ ఆధారిత వ్యవసాయంపై దృష్టి సారించాలని పిలుపు నిచ్చారు. రాష్ట్ర స్థూల ఆర్థికోత్పత్తి (+ూణూ) సుమారు రూ.17 లక్షల కోట్లు ఉండగా, వ్యవసాయ రంగం వాటా కేవలం 15 శాతం మాత్రమే ఉండటం రైతుల ఆర్థిక పరిస్థితిని సూచిస్తోందన్నారు. రైతుల ఆదాయం పెరగాలంటే వాణిజ్య పంటలు, విలువ ఆధారిత



పరిశ్రమలే శాశ్వత పరిష్కారమని పేర్కొన్నారు.ఇటీవల తొమ్మిది రోజుల్లో రైతుల ఖాతాల్లో రూ.9 వేల కోట్ల పెట్టుబడి సాయం జమ చేశామని తెలిపారు. నాగార్జునసాగర్, కృష్ణా జలాలు, సీతారామ ఎత్తిపోతల పథకం, పాలేరు లింక్, ఎన్కూరు--రాజీవ్ లింక్ కాలువల ద్వారా లభించే నీటిని వినియోగించుకొని ఖమ్మం జిల్లాలో ఉద్యాన పంటల సాగును మరింత విస్తరించాలని సూచించారు.కొణిజెర్ల మండలం భవిష్యత్తులో రాష్ట్రం లోనే ప్రముఖ పారిశ్రామిక మండలంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఇక్కడ ఏర్పాటు చేస్తున్న సీడ్ గార్డెన్ ద్వారా దేశవ్యాప్తంగా రైతులకు నాణ్యమైన ఆయిల్ పామ్ విత్తనాలు అందించే స్థాయికి ఈ కేంద్రం ఎదగాలని అన్నారు. సూపర్ ఎల్‌నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ప్రత్యామ్నాయ పంటలపై ప్రతి గ్రామంలో రైతులతో చర్చలు నిర్వహించి అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు.మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ గత మూడు దశాబ్దాలుగా గోద్రెజ్ సంస్థ ఆయిల్ పామ్ గెలల కొనుగోలు లో రైతులకు భాగస్వామిగా నిలుస్తోందని తెలిపారు. రాష్ట్ర విభజన అనంతరం తెలంగాణలో ఆయిల్ పామ్ ఆధారిత పరిశ్రమలను అభివృద్ధి చేసే అవకాశాలు మరింత విస్తరించాయని, దేశంలోనే ఆయిల్ పామ్ హబ్‌గా తెలంగాణను తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.ఒకప్పుడు ఉమ్మడి ఖమ్మం జిల్లాకే పరిమితమైన ఆయిల్ పామ్ సాగు, నేడు రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు విస్తరించిందని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో సుమారు 3 లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు జరుగుతోందని, రానున్న 2 నుంచి 3 సంవత్సరాల్లో దానిని 10 లక్షల ఎకరాలకు పెంచడమే ప్రభుత్వ లక్ష్యమని వెల్లడించారు.దేశం వంటనూనెల్లో స్వయం సమృద్ధి సాధించాలంటే సుమారు 70 లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు అవసరమని చెప్పారు. ప్రస్తుతం దేశంలోని ఆయిల్ పామ్ సాగులో దాదాపు 90 శాతం తెలుగు రాష్ట్రాల నుంచే జరుగుతోందన్నారు. తెలంగాణలో ఇప్పటి వరకు మూడు ఆయిల్ పామ్ ఫ్యాక్టరీలు పనిచేస్తుండగా, గోద్రెజ్ ఏర్పాటు చేసిన ఈ పరిశ్రమ నాలుగో ఫ్యాక్టరీ అని తెలిపారు.దేశంలో ఇప్పటి వరకు ఆయిల్ పామ్‌కు ప్రత్యేక సీడ్ గార్డెన్ లేకపోవడం గమనార్హమని, గోద్రెజ్ సంస్థ మలేషియా భాగస్వామ్యంతో ఖమ్మంలో దేశంలోనే తొలి ఆధునిక సీడ్ గార్డెన్‌ను ఏర్పాటు చేస్తోందని చెప్పారు. సీడ్ గార్డెన్‌తో పాటు పరిశోధన కేంద్రం, రైతులకు అవగాహన కల్పించే ప్రదర్శన విభాగాలు, శిక్షణా కార్యక్రమాలు, నాణ్యమైన నర్సరీల ఏర్పాటు వంటి కార్యక్రమాలకు కూడా నేటి నుంచే శ్రీకారం చుడుతున్నామని తెలిపారు.ఈ సమీకృత ఆయిల్ పామ్ కేంద్రం రైతులకు అన్ని విధాలా ఉపయోగపడు తుందని మంత్రి పేర్కొన్నారు. రైతుల సందేహాల నివృత్తి, శాస్త్రీయ సాగుపై మార్గదర్శకాలు, నాణ్యమైన మొక్కలు, వ్యవసాయ పరికరాలు, ఎరువులు, పురుగు మందులు, అవసరమైన సాంకేతిక సేవలు ఒకే కేంద్రంలో అందుబాటులో ఉంటాయని తెలిపారు. రైతులు శాస్త్రీయ పద్ధతుల్లో సాగు చేపడితే ఎకరాకు 15 నుంచి 16 టన్నుల వరకు ఆయిల్ పామ్ గెలల దిగుబడి సాధించవచ్చని చెప్పారు. రాష్ట్రంలో త్వరలోనే మరో ఆరు ఆయిల్ పామ్ ఫ్యాక్టరీలను ప్రారంభించనున్నట్లు వెల్లడించారు.ప్రస్తుతం నెలకొన్న సూపర్ ఎల్‌నినో పరిస్థితుల్లో పంటల వైవిధ్యీకరణ అత్యంత అవసరమని పేర్కొన్నారు. పసిఫిక్ మహా సముద్రంలో ఉష్ణోగ్రతలు పెరగడం వల్ల దక్షిణ భారతదేశంలో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశాలు ఉన్నాయని, ఇలాంటి పరిస్థితుల్లో ఆయిల్ పామ్, ఉద్యాన పంటలు రైతులకు స్థిరమైన ఆదాయాన్ని అందించే ఉత్తమ ప్రత్యామ్నాయమని వివరించారు.ఆయిల్ పామ్ రైతులు ఆర్థికంగా ఎంతో అభివృద్ధి చెందుతున్నారని, ఆయిల్ పామ్ సాగు చేస్తున్న అనేక మంది రైతుల కుటుంబాలు ఆర్థికంగా స్థిరపడి, వారిపిల్లలు విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించే స్థాయికి ఎదిగారని అన్నారు. ఇతర ఏ పంటతోనూ పోల్చలేనంత ఆదాయం ఆయిల్ పామ్ ద్వారా లభిస్తుందని పేర్కొన్నారు. తాను కూడా ఆయిల్ పామ్ సాగు చేస్తున్న రైతునేనని గుర్తు చేశారు.వ్యవసాయ అనుబంధ పరిశ్రమలను ప్రోత్సహించడం రాష్ట్ర ప్రభుత్వ విధానమని తెలిపారు. ఏ జిల్లాలోనైనా 10 వేల ఎకరాలకు పైగా ఆయిల్ పామ్ సాగు ఉంటే అక్కడే ప్రాసెసింగ్ పరిశ్రమ ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. ఆయిల్ పామ్ రైతుల ప్రయోజనాల కోసం కేంద్ర ప్రభుత్వం కనీస మద్దతు ధరను పెంచాలని, అలాగే దిగుమతులపై సుంకాలు పెంచాలని రాష్ట్ర ప్రభుత్వం కోరుతోందన్నారు.ఆయిల్ పామ్ తోటల్లో కంది, పత్తి, పప్పు ధాన్యాలు వంటి అంతర పంటలను విజయవంతంగా సాగు చేయవచ్చని చెప్పారు. తద్వారా రైతులకు ప్రారంభ సంవత్సరాల్లోనే అదనపు ఆదాయం లభిస్తుందని వివరించారు. ఖమ్మం జిల్లా దేశానికే స్ఫూర్తిగా నిలుస్తోందని మంత్రి పేర్కొన్నారు. ఇలాంటి పరిశ్రమల ఏర్పాటు ద్వారా రైతులకు మెరుగైన ఆదాయం, యువతకు స్థానికంగానే ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు. గోద్రెజ్ సంస్థ మరో పరిశ్రమను కూడా ఖమ్మంలో ఏర్పాటు చేయాలనుకుంటే అవసరమైన భూమిని కేటాయించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు.

ఆయిల్ పామ్ సాగు విస్తరణతో పాటు వ్యవసాయ ఆధారిత పరిశ్రమల అభివృద్ధే తెలంగాణ రైతుల ఆర్థికాభివృద్ధికి బాటలు వేస్తుందని, ఖమ్మం జిల్లా దేశంలోనే ఆయిల్ పామ్ రంగానికి ఆదర్శంగా నిలుస్తుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆశాభావం వ్యక్తం చేశారు.వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి సురేంద్ర మోహన్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం గత ఏడాది డిసెంబర్‌లో తెలంగాణ రైజింగ్--2047 విజన్ డాక్యుమెంట్ ను విడుదల చేసిందని తెలిపారు. ఆ విజన్‌కు అనుగుణంగా వ్యవసాయ రంగ అభివృద్ధికి సమగ్ర కార్యాచరణ రూపొందించామని, ప్రస్తుతం సుమారు 40 బిలియన్ డాలర్లుగా ఉన్న వ్యవసాయ రంగ ఆర్థిక విలువను 2047 నాటికి 400 బిలియన్ డాలర్లకు పెంచడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని వివరించారు.రాష్ట్రంలో ప్రస్తుతం 3.36 లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు జరుగుతోందని, గత మూడు సంవత్సరాల్లోనే 2 లక్షల ఎకరాల కొత్త విస్తీర్ణం ఆయిల్ పామ్ సాగులోకి రావడం దేశంలోనే అత్యధికమని తెలిపారు. గోద్రెజ్ సంస్థకు ఖమ్మం జిల్లాలో 113ఎకరాల భూమిని కేటాయించి, అవసరమైన అన్ని అనుమతులను వేగవంతంగా మంజూరు చేయడం ద్వారా, రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో దేశంలోనే తొలి సమీకృత ఆయిల్ పామ్ కాంప్లెక్స్ ను ఏర్పాటు చేయడం సాధ్యమైందన్నారు. గోద్రెజ్ ఇండస్ట్రీస్ చైర్మెన్ నాదిర్ బి. గోద్రెజ్ మాట్లాడుతూ ఆయిల్ పామ్ సాగు అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు. దేశం వంటనూనెల ఉత్పత్తిలో స్వయం సమృద్ధి సాధించడం జాతీయ లక్ష్యమని, ఆ లక్ష్య సాధనలో తెలంగాణ ప్రభుత్వం కీలక పాత్ర పోషిస్తోందన్నారు.ఆయిల్ పామ్ సాగు విస్తరణలో మహిళలు మరింత చురుకుగా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. రైతు కుటుంబాల్లో మహిళల భాగస్వామ్యం పెరిగితే ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం మరింత పెరిగి, దేశం వంటనూనెల ఉత్పత్తిలో స్వయం సమృద్ధి సాధించే లక్ష్యం వేగంగా నెరవేరుతుందని పేర్కొన్నారు.గోద్రెజ్ అగ్రోవెట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ అండ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సునీల్ కటారియా మాట్లాడుతూ గత మూడు దశాబ్దాలుగా గోద్రెజ్ సంస్థ దేశ వ్యాప్తంగా ఆయిల్ పామ్ రంగంలో పని చేస్తోందన్నారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా వేల హెక్టార్లలో ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహిస్తూ, దేశంలోని ప్రముఖ ఆయిల్ పామ్ సంస్థల్లో ఒకటిగా గోద్రెజ్ ఎదిగిందని తెలిపారు. భారత్ ఇప్పటికీ వంటనూనెల అవసరాల కోసం విదేశీ దిగుమతులపై ఆధారపడుతోందని, దేశీయ ఉత్పత్తిని పెంచేందుకు ఆయిల్ పామ్ సాగు విస్తరణ అత్యంత అవసరమని పేర్కొన్నారు. ఈ దిశగా తెలంగాణ రాష్ట్రం దేశంలోనే వేగంగా ఎదుగుతున్న రాష్ట్రంగా నిలిచిందని కొనియాడారు.తెలంగాణ ప్రభుత్వ సహకారంతో ఖమ్మం జిల్లాలో తొలి సమీకృత ఆయిల్ పామ్ కాంప్లెక్స్ ను ఏర్పాటు చేశామని తెలిపారు. ఇదే ప్రాంగణంలో త్వరలోనే ఎడిబుల్ ఆయిల్ రిఫైనరీని కూడా ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ఈ సమీకృత ప్రాజెక్టు ద్వారా 700 మందికి పైగా ప్రత్యక్ష ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు చెప్పారు.నాణ్యమైన ఆయిల్ పామ్ మొక్కల ఉత్పత్తి కోసం ఖమ్మంలోనే సీడ్ గార్డెన్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. రైతులకు మెరుగైన నాణ్యత గల నాట్లను అందుబాటులోకి తీసుకురావడం ద్వారా ఆయిల్ పామ్ సాగు మరింత విస్తరించేందుకు సంస్థ కృషి చేస్తుందని చెప్పారు. గత 30 సంవత్సరా లుగా ఈ ప్రాంతంలో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని రైతులు కోరుకుంటూ వచ్చారని తెలిపారు. నూతన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఫ్యాక్టరీ నిర్మాణ పనులు ప్రారంభమై, నేడు పూర్తై ప్రారంభోత్సవం జరగడం ఈ ప్రాంత ప్రజల వారని, వారికి ఎక్కువగా ఉపాధి అవకాశాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఉద్యాన శాఖ డైరెక్టర్ యాస్మిన్ బాషా, సుడా చైర్‌పర్సన్ దుర్గా ప్రసాద్ , రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, వైరా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, సర్పంచ్ లు, గోద్రెజ్ సంస్థ ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, ఆయిల్ పామ్ రైతులు, పెద్ద సంఖ్యలో ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ హామీలు వెంటనే అమలు చేయాలి

## కేకే కమిటీ ముందు ఉద్యమకారుల ఫోరం వినతి

పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూలై 20:



తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన ఉద్యమకారులకు ప్రభుత్వం ప్రకటించిన సంక్షేమ హామీలను ఎలాంటి ఆలస్యం లేకుండా అమలు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మంథని నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం హైదరాబాద్‌లోని సచివాలయం ఎదురుగా ఉన్న అమరుల జ్యోతి వద్ద కేకే కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉద్యమకారుల సంప్రదింపుల సమావేశంలో వారు తమ అభిప్రాయాలు, సూచనలు వెల్లడించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఉద్యమకారుల సేవలను ప్రభుత్వం గుర్తించి ఎన్నికల హామీలను వెంటనే అమలు చేయాలని కోరారు. ఉద్యమకారుల సమస్యల పరిష్కారం కోసం కేకే కమిటీని ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, మేనిఫెస్టో కమిటీ చైర్మన్, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, కమిటీ సభ్యులు కే. కేశవరావు, కోదండరాం, పొన్నం ప్రభాకర్, అద్దంకి దయాకర్, రాములు నాయక్, మోతె శోభన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీనివాస్ ఆదేశాల మేరకు కమిటీ ముందు హాజరైన ప్రతినిధులు ఉద్యమకారుల గుర్తింపు ప్రక్రియను వేగవంతం చేసి, ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న హామీలను అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి ఉద్యమకాండికి 250 గజాల ఇంటి స్థలం, నెలకు రూ.25 వేల పెన్షన్, రూ.1000 కోట్ల నిధులతో ఉద్యమకారుల కార్పొరేషన్ ఏర్పాటు, ఉచిత వైద్య సదుపాయం, ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాల్లో 20 శాతం రిజర్వేషన్, ఉద్యమకారుల పిల్లలకు ఉచిత విద్య వంటి సంక్షేమ పథకాలను అమలు చేయాలని కోరారు. ఉద్యమకారులకు శాశ్వత సామాజిక భద్రత కల్పిస్తూ ఎలాంటి జాప్యం లేకుండా న్యాయం చేయాలని కేకే కమిటీని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కన్వీనర్ గుండేటి ఐలయ్య యాదవ్, రాష్ట్ర కార్యదర్శి ఎక్కేటి అనంతరెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు మంథని విజయకుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వేల్పుల గట్టయ్య, ఉద్యమకారులు దేవళ్ల విజయ్‌కుమార్, బండారు సుధాకర్, అజిత్‌రావు, సాగర్ పాల్గొన్నారు.

# ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యం





## గ్రీవెన్స్ డేలో ఫిర్యాదులు స్వీకరించిన రామగుండం పోలీస్ కమిషనర్

పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూలై 20:

ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించి వారి సమస్యలకు సత్వర పరిష్కారం చూపడంతో పాటు బాధితులకు త్వరితగతిన న్యాయం అందించడమే లక్ష్యంగా ప్రతి సోమవారం రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు రామగుండం పోలీస్ కమిషనర్ తెలిపారు.సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డేలో పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల నుంచి వినతులు స్వీకరించారు. అనంతరం సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులతో మాట్లాడి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.ప్రజలకు పోలీసు సేవలను మరింత చేరువ చేయడమే లక్ష్యంగా ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని కమిషనర్ తెలిపారు. పోలీస్ అధికారులు, సిబ్బంది స్టేషన్లకు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, వారి సమస్యలను ఓర్పుతో విని ఫిర్యాదులను స్వీకరించి, అవసరమైతే క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. దీంతో పోలీసు శాఖపై ప్రజల్లో మరింత భరోసా, విశ్వాసం పెరుగుతుందన్నారు.ప్రజలు, బాధితులు తమ సమస్యలను నేరుగా పోలీసు అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా వాటిని చట్టపరిధిలో సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని కమిషనర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ (పరిపాలన) కె. శ్రీనివాస్ పాల్గొన్నారు.

# బాలికల భద్రతే షీ టీమ్స్ లక్ష్యం





## డ్రగ్స్, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని విద్యార్థులకు ఎస్ఐ ఉషారాణి సూచన

పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూలై 20:

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల జోన్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంచిర్యాల షీ టీమ్స్ ఆధ్వర్యంలో బాలికల భద్రత, డ్రగ్స్ నిర్మూలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షీ టీమ్స్ ఎస్ఐ ఉషారాణి మాట్లాడుతూ బాలికల భద్రతే షీ టీమ్స్ ప్రధాన లక్ష్యమని తెలిపారు. పాఠశాలలో గానీ, బయట గానీ ఎవరైనా వేధింపులకు పాల్పడినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, అత్యవసర పరిస్థితుల్లో డయల్-- 100కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. మహిళలు, బాలికలపై వేధింపులకు పాల్పడే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.విద్యార్థులు చిన్నచిన్న విషయాలకు ఆవేదన చెందకుండా తమ లక్ష్యంపై దృష్టి సారించి చదువుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పిల్లల ప్రవర్తనను ఎప్పటికప్పుడు గమనిస్తూ వారిలో క్రమశిక్షణ, మంచి విలువలు పెంపొందేలా కృషి చేయాలని కోరారు. డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాల వినియోగం వల్ల జ్ఞాపకశక్తి తగ్గిపోవడంతో పాటు కేంద్ర నాడీ వ్యవస్థ దెబ్బతిని వ్యక్తి ఆలోచనలు, ప్రవర్తనపై నియంత్రణ కోల్పోయే ప్రమాదం ఉందని వివరించారు. అలాంటి పరిస్థితులు నేరాలకు దారితీసే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు.చెడుస్నేహాలు, తప్పుడు అలవాట్లు యువత భవిష్యత్తును నాశనం చేస్తాయని పేర్కొంటూ, మంచి స్నేహితులను ఎంపిక చేసుకోవడం ద్వారా జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చున్నారు. డ్రగ్స్ వినియోగం చట్టరీత్యా తీవ్రమైన నేరమని, అలాంటి కేసుల్లో అరెస్టయితే భవిష్యత్తు పూర్తిగా దెబ్బతింటుందని హెచ్చరించారు. ఎవరైనా డ్రగ్స్ లేదా ఇతర చెడు వ్యసనాలకు ప్రోత్సహించేందుకు ప్రయత్నిస్తే వెంటనే పోలీసులకు లేదా ఉపాధ్యాయులకు సమాచారం ఇవ్వాలని, అలాంటి వ్యక్తులకు దూరంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో షీ టీమ్స్ సిబ్బంది, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పోచమ్మ బోనాలు జగిత్యాల లో

జగిత్యాల ప్రతినిధి :: జులై 20 అర్జున్ సమాచారం

జగిత్యాల పట్టణం 38వ వార్డులో ముత్యాల పోచమ్మ తల్లి బోనాల పండుగ కార్యక్రమంలో భాగంగా మహిళలతో కలిసి బోనమెత్తిన జగిత్యాల జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్. పోచమ్మ తల్లి కృపాకటాక్ష ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నారు ఈ కార్యక్రమంలో పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అయిల్నేని వెంకటేశ్వరరావు స్థానిక కౌన్సిలర్ పిట్ట ధర్మరాజు నాయకులు లైశెట్టి వెంకన్న తాడేపు మహేష్ దేవన్న సత్తన్న తాడేపు వెంకట రమణ చిట్ల మల్లేశం అనురాధ తాడేపు మల్లేశం జంగిలి మల్లికార్జున్ జంగిలి మహేష్ ఐలి మల్లేశం నల్ల గంగాధర్ నల్ల అరుణ్ తాడేపు నరేందర్ మనీదేప్ తదితరులు పాల్గొన్నారు.



## బస్సు డ్రైవర్, కండక్టర్‌పై యువకుడి దాడి



ొ(అర్జున్ సమాచారం ప్రతినిధి జులై. 20)

కృష్ణా జిల్లా తోట్లవల్లూరు మండలం రొయ్యూరు వద్ద విజయవాడ - అవనిగడ్డ కరకట్ట బస్సు డ్రైవర్, కండక్టర్‌పై ఒక యువకుడు ఘాతూకానికి పాల్పడ్డాడు... బస్సు నిండిపోయింది వెనక బస్సు ఖాళీగావస్తుంది దానిలో ఎక్కండి అని డ్రైవర్ చెప్పాడు. విజయవాడ నుండి కరకట్ట మార్గంలో అవనిగడ్డ వైపు వెళ్తున్న ఈ ఆర్టీసీ బస్సుకు అడ్డంగా సదరు యువకుడు తన ద్విచక్ర వాహనాన్ని నిలిపివేశాడు.అనంతరం బస్సు సిబ్బందిపై దాడికి దిగడమే కాకుండా, బస్సులోని ప్రయాణికులను సైతం తీవ్ర పదజాలంతో దూషించాడు. ఈ అకస్మాత్తు గొడవ మరియు వాహనం అడ్డుగా ఉండటం వల్ల రొయ్యూరు వద్దసుమారు గంటసేపు తీవ్ర ట్రాఫిక్ స్తంభించిపోయింది. ఘటన అనంతరం డ్రైవర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## త్రిపుర డీజీపీ అనురాగ్ ధన్కడ్ ఆత్మహత్య



అర్జున్ సమాచారం ప్రతినిధి జులై. 20

అగర్తలాత్రిపుర రాష్ట్ర డీజీపీగా విధులు నిర్వహిస్తున్న అనురాగ్ ధన్కడ్ ఆత్మహత్య చేసుకొని ప్రాణాలు కోల్పోయారు. అగర్తలాలోని పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో ఆయన తన సర్వీస్ తుపాకీతో కాల్చుకొని ఆత్మహత్యకు పాల్పడినట్టు తెలుస్తోంది. ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.త్రిపుర రాష్ట్రంలో సోమవారం ఉదయం ఒక షాకింగ్ ఘటన వెలుగు చూసింది. రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ)గా విధులు నిర్వహిస్తున్న సీనియర్ ఐపీఎస్ అధికారి అనురాగ్ ధన్కడ్ ఆత్మహత్య చేసుకొని ప్రాణాలు కోల్పోయారు.సమాచారం అందుకున్న పోలీసులు.. అక్కడికి చేరుకొని ఆయన మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అగర్తలాలోని జీబీ ఆసుపత్రికి తరలించారు.రాష్ట్ర అత్యున్నత పోలీసు అధికారి ఇలా ఆకస్మికంగా, విషాదకర రీతిలో మరణించడం త్రిపుర పరిపాలన, శాంతిభద్రతల వర్గాల్లో తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించడంతో. ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు.. అనురాగ్ ధన్కడ్ ఆత్మహత్యకు గల తక్షణ కారణాలపై ఆరా తీస్తున్నారు. అలాగే సీనియర్ ఐపీఎస్ అధికారి మరణానికి దారితీసిన పరిస్థితులను నిర్ధారించడానికి ప్రభుత్వం త్వరలోనే ఉన్నత స్థాయి విచారణకు ఆదేశించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. కాగా త్రిపుర కేడర్‌కు చెందిన 1994 బ్యాచ్ ఐపీఎస్ అధికారి అయిన అనురాగ్ ధంకర్, 2025 మే నెలలో త్రిపుర డీజీపీ బాధ్యతలు స్వీకరించారు.

## ఈనెల 26న నిర్వహించే సదస్సును విజయవంతం చేయాలి ..బహుజన సేన

పెద్దపల్లి. ప్రతినిధి అర్జున్ సమాచారం. జులై 20,

రాష్ట్రంలోని బహుజానులం తా సంఘటితం కావాలని బహుజన సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు తగరం శంకర్ లాల్ పిలుపునిచ్చారు. పెద్దప ల్లి ప్రెస్ క్లబ్ లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ 1902 లోనే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు ఛత్రపతి సాహు మహారాజ్ 50 శాతం రిజర్వేషన్లు అమలు చేశారని గుర్తు చేశారు. నేటి పాలకులు 80 శాతం పైగా ఉన్న బహుజ న వర్గాలకు రిజర్వేషన్లు సరి గా అందకుండా చేస్తూ వారిని దేశ సంపదకు దూరం చేస్తు న్నారని ధ్వజమెత్తారు. ఛత్రప తి సాహు మహారాజ్, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ స్ఫూర్తితో అణగారిన వర్గాలకు న్యాయం జరిగేలా ఉద్యమానికి మద్దతుగా నిలవాలని ప్రజలను కోరారు. ఛత్రపతి సాహు మహారాజ్ జయంతి సందర్భంగా బహుజన సేన ఆద్వర్యంలో హైదారాబాద్ బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఈనెల 26న నిర్వహించే సదస్సుకు ప్రజాస్వామిక వాదులు, బహుజన సంఘాల నాయకులు, యువకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని



కోరారు. అంతకుముందు సదస్సు కరపత్రాలను ఆవిష్కరించారు. సమావే శంలో వివిధ సంఘాల నాయకులు నోమూరి శ్రీధర్, నూనె కుమార్, ఆసం తిరుపతి, కట్కూరి సందీప్, గద్దల శంకర్, సంకెనపల్లి లక్ష్మణ్, బి. లక్ష్మణ్, లింగంపల్లి శంకర్, రాగమల్ల మధుకర్, దొడ్ల రమేష్, కోల శ్రీనివాస్, నల్లవెల్లి శంకర్, కంకటి లింగమూర్తి, పాల్గొన్నారు.

PRGI NO: TGTEL/25/A5514
అర్జున్ సమాచారం
www.arjunsamaachaaram.in
తెలుగు దినపత్రిక

సినిమా
CINEMA



# రుద్రవీణ తర్వాత మళ్లీ మెగా మ్యాజిక్..

## రెండు జాతీయ అవార్డులు రావడంతో భావోద్వేగానికి గురైన నిహారిక!

మెగా డాటర్ నిహారిక కొణిదెల నిర్మాతగా రూపొందించిన 'కమిటీ కుర్రోళ్ళు' చిత్రం జాతీయ స్థాయిలో అరుదైన గుర్తింపును సొంతం చేసుకుంది. గ్రామీణ నేపథ్యంతో, కొత్త నటీనటులతో తెరకెక్కిన ఈ చిత్రం ప్రతిష్టాత్మక 72వ జాతీయ చలనచిత్ర పురస్కారాల్లో రెండు అవార్డులు గెలుచుకుని తెలుగు సినీ పరిశ్రమకు మరోసారి గర్వకారణంగా నిలిచింది. ఈ విజయాన్ని పురస్కరించుకుని ఆదివారం హైదరాబాద్‌లో చిత్రబృందం ప్రత్యేక సక్సెస్ మీట్ నిర్వహించింది. ఈ సందర్భంగా మాట్లాడిన నిర్మాత నిహారిక కొణిదెల తన ఆనందాన్ని భావోద్వేగంతో పంచుకున్నారు. తమ కుటుంబానికి జాతీయ అవార్డులతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేస్తూ.. సరిగ్గా 36 ఏళ్ల క్రితం మా నాన్న నాగబాబు నిర్మాతగా రూపొందించిన తొలి చిత్రం 'రుద్రవీణ' మూడు జాతీయ అవార్డులు అందుకుంది.





# లైనప్ అదిరింది

మమితాబైజు లైనప్ మామూలుగా లేదు. 'ప్రేమలు' సినిమాతో సౌత్‌లో స్టార్ హీరోయిన్‌గా ఎదిగిన ఈ అందాలభామ ఇప్పుడు అన్ని భాషల్నీ కవర్ చేస్తూ వరుసపెట్టి సినిమాలు చేస్తున్నది. అగ్రహీరో, తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్‌తో కలిసి ఆమె నటించిన 'జననాయగన్' చిత్రం ఈ నెల 23న విడుదలకానున్న విషయం తెలిసిందే. ఇక సూర్యతో ఆమె నటించిన తెలుగు సినిమా 'విశ్వనాథ్ అండ్ సన్స్' ఆగస్ట్ 14న విడుదల కానున్నట్టు తెలుస్తున్నది. ఒదర్శకుడు వెంకీ అట్లూరి ఫ్యామిలీ, లవ్ డ్రామాగా తెరకెక్కిస్తున్న ఈ సినిమాపై ఇప్పటికే అంచనాలు భారీగా ఉన్నాయి. ఇక మలయాళంలో మమితా నటించిన 'బెత్లెహం కుటుంబ యూనిట్' ఆగస్ట్ 21న రిలీజ్ కానుంది. ఫహాత్ ఫాజిల్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో మమిత సరికొత్త పాత్రలో కనిపించనున్నది. నివిన్ పౌలీ హీరో. ఈ విధంగా విజయ్, సూర్య, నివిన్‌పౌలీ వంటి ప్రముఖ నటుల సినిమాల్లో నటిస్తూ అద్భుతమైన కెరీర్‌ని కొనసాగిస్తున్నది మమితా బైజు.

# వందకోట్లు ఇచ్చినా అందులో చేరను

'సోషల్ మీడియాకు దూరంగా ఉండటం వల్ల ప్రాణం హాయిగా ఉంది' అంటున్నారు కేరళ సోయగం ఐశ్వర్య లక్ష్మి. తాజా ఇంటర్వ్యూలో తాను చేస్తున్న సినిమాల గురించి, సోషల్ మీడియా గురించి ఆసక్తికరంగా మాట్లాడారామె. 'ఒకప్పుడు సోషల్‌మీడియాలో చురుగ్గా ఉండేదాన్ని. కానీ నా ఫొటోలు మార్ఫింగ్ చేసి, అసభ్యకరమైన కామెంట్లు పెట్టి కొందరు నన్ను బాధపెట్టారు. వాళ్ల వల్ల అంతా నన్ను ద్వేషిస్తున్నట్టు అనిపించేది. ఇప్పుడు సోషల్‌మీడియాకు దూరంగా, ప్రేక్షకులకు దగ్గరగా ఉంటున్నా. వందకోట్లు ఇచ్చినా మళ్లీ సోషల్ మీడియా జోలికి మాత్రం పోను' అంటూ తెగేసి చెప్పింది ఐశ్వర్య లక్ష్మి.తన తాజా సినిమా 'గట్టాకుస్తీ 2' గురించి మాట్లాడుతూ "గట్టాకుస్తీ 2' మంచి విజయం సాధించిందని అంతా అంటుంటే ఆనందంగా ఉంది. స్త్రీ,పురుష సమానత్వాన్ని ప్రతిబింబించే సినిమా అది. అందుకే అది నా మనసుకు దగ్గరైన సినిమా.' అంటూ ఐశ్వర్యలక్ష్మి ఆనందం వెలిబుచ్చింది. ప్రస్తుతం ఓ ఫీమేల్ సెంట్రిక్ మూవీలో పోలీస్ ఆఫీసర్‌గా నటిస్తున్నది ఐశ్వర్యలక్ష్మి. 'తీవియన్ పొట్రు', 'లవ్' అనే వెబ్ సిరీస్‌లు కూడా ఈ అమ్మడి చేతిలో ఉన్నాయి. త్వరలో తెలుగు ప్రేక్షకులను కూడా ఈ అందాలభామ పలకరించనున్నదని టాక్



# నన్నంతా ఫ్యామిలీ హీరో అంటున్నారు

'సినిమాకు అద్భుతమైన స్పందన వచ్చింది. థియేటర్లలో ప్రేక్షకులు ఓ రేంజ్‌లో సినిమాను ఎంజాయ్ చేస్తున్నారు. అమెరికా నుంచి కూడా అభినందనలు వస్తున్నాయి. ప్రతిచోటా షోలు పెరుగుతున్నాయి. మౌత్ టాక్ స్ప్రెడ్ అయి, విజయం వైపు సినిమా దూసుకుపోతున్నది. నన్నంతా ఫ్యామిలీ హీరో అంటున్నారు. ఇంతటి విజయాన్నిచ్చిన ప్రేక్షకులకు ధన్యవాదాలు' అని హీరో తిరువీర్ అన్నారు. ఆయన, ఐశ్వర్య రాజేశ్ జంటగా నటించిన రూరల్ కామెడీ ఎంటర్‌టైనర్ 'ఓ..!సుకుమారి



# 'రామాయణ' ఓ మహా ప్రయాణానికి శ్రీకారం

'ఇది కేవలం సినిమా మాత్రమే కాదు. మనదేశం కల. ఆ కలను నిజం చేసేందుకు మేమంతా చేసిన ప్రయత్నమే 'రామాయణ' ' అన్నారు నటుడు, నిర్మాత యశ్. ఆయన రావణుడిగా నటిస్తూ నమిత్ మల్హోత్రాతో కలిసి స్వయంగా నిర్మించిన పానిండియా పౌరాణిక దృశ్యకావ్యం 'రామాయణ'. రణబీర్‌కపూర్ రాముడిగా, సాయిపల్లవి సీతగా నటిస్తున్న ఈ చిత్రానికి నితేశ్ తివారీ దర్శకత్వం వహిస్తున్నారు. రెండు భాగాలుగా ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుండగా, 'రామాయణ : పార్ట్ 1' దీపావళి కానుకగా నవంబర్‌లో విడుదల కానున్నది. ఈ సందర్భంగా ఈ నెల 24న ఈ సినిమా ట్రైలర్‌ని విడుదల చేయనున్నారు.ఇందులో భాగంగా దేశ రాజధాని దిల్లీలో ప్రథమ్ సంకల్ప్ పేరిట ఏర్పాటు చేసిన వేడుకలో నటుడు, నిర్మాత యశ్ మాట్లాడారు. 'మన సీతారాముల కథను ప్రపంచ వేదికపై నిలబెట్టాలనే సంకల్పంతో చేసిన ప్రయత్నమిది. దేశ సాంస్కృతిక వైభవాన్ని ప్రపంచానికి పరిచయం చేసే ఓ మహా ప్రయాణానికి శ్రీకారం ఈ 'రామాయణ" అని దర్శకుడు నితేశ్ తివారి పేర్కొన్నారు.





# మంచిర్యాల జిల్లాలో నేడు కేటీఆర్ పర్యటన.. బాధిత రైతు కుటుంబాలకు పరామర్శ

**అర్జున్ సమాచారం జులై 20 మంచిర్యాల జిల్లా.ప్రతినిధి:**




మంచిర్యాల భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కే.టి. రామారావు (కేటీఆర్) మంగళవారం మంచిర్యాల జిల్లాలో పర్యటించనున్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల ప్రభావంతో గోడలు కూలి ప్రాణాలు కోల్పోయిన రైతుల కుటుంబాలను లక్షెట్టిపేటలో పరామర్శించనున్నారు. బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి వారి సమస్యలను తెలుసుకుని ధైర్యం చెప్పనున్నారు. ఈ పర్యటనలో లక్షెట్టిపేటతో పాటు జిల్లాలోని పలుచోట్ల ఆయన పర్యటన కొనసాగనుంది. భారత రాష్ట్ర సమితి జిల్లా అధ్యక్షుడు, మాజీ శాసనసభ్యుడు బాల్క సుమన్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేపట్టారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై పర్యటనను విజయవంతం చేయాలని కోటపల్లి మండల సామాజిక మాధ్యమాల బాధ్యుడు బాపు నాయక్ పిలుపునిచ్చారు.

# ముదిగుంటలో నూతన బోరు మంజూరు.. మంత్రి వివేక్‌కు గ్రామస్థుల కృతజ్ఞత...



**అర్జున్ సమాచారం జులై 20 మంచిర్యాల జిల్లా.ప్రతినిధి:**

మంచిర్యాల:జిల్లా జైపూర్ మండలం ముదిగుంట గ్రామంలోని మాట్టిన్ సోదరుల తాగునీటి సమస్య పరిష్కారానికి నూతన బోరు మంజూరు కావడంతో గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. ప్రజల అవసరాలను గుర్తించి వెంటనే స్పందించిన రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ అభివృద్ధి పనికి కృషి చేసిన ముదిగుంట గ్రామ మాజీ సర్పంచ్ బత్తుల శ్రీనివాస్ యాదవ్, గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులను గ్రామస్థులు అభినందించారు. పదవులతో సంబంధం లేకుండానే ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేసే నాయకత్వం లభించడం తమ అదృష్టమని మాట్టిన్ సోదరులు ఆనందం వ్యక్తం చేశారు. గ్రామాభివృద్ధికి ఇలాంటి సేవలు కొనసాగాలని వారు ఆకాంక్షించారు.

# పొలంపల్లి గ్రామ పంచాయతీలో ఘనంగా మహిళా, బాల సభలు



**భీమారం(మంచిర్యాల),అర్జున్ సమాచారం,జూలై 20,**

2026-27 గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక (జిపిడిపి) ప్రణాళికలో భాగంగా, పొలంపల్లి గ్రామ సర్పంచ్ శ్రీమతి దర్శనాల ప్రమీల-రమేష్ గారి అధ్యక్షతన గ్రామ పంచాయతీలో మహిళా సభ మరియు బాల సభలను నిర్వహించారు. గ్రామ అభివృద్ధిపై



చర్చించి, ప్రజల నుండి విలువైన సూచనలను సేకరించారు. ?సమావేశం అనంతరం పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఇంటింటికీ మొక్కలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బంది మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# గోదావరిఖనిలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం.. విస్తృత తనిఖీలు







## 32 మోటార్‌సైకిళ్లు, టాటా ఏస్ ట్రాలీ స్వాధీనం.. నంబర్ ప్లేట్లు లేని 12 ద్విచక్ర వాహనాలు పోలీస్ స్టేషన్‌కు తరలింపు

**పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూలై 20:**

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో సిక్‌వాడా ప్రాంతంలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నార్కోటిక్ డాగ్ సహాయంతో పాత భవనాలు, జనసంచారం తక్కువగా ఉండే ప్రాంతాల్లో విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. ప్రతి ఇంటిని క్షుణ్ణంగా పరిశీలించారు. తనిఖీల్లో 32 మోటార్‌సైకిళ్లు, ఒక టాటా ఏస్ ట్రాలీని స్వాధీనం చేసుకోగా, నంబర్ ప్లేట్లు లేని 12 ద్విచక్ర వాహనాలను తదుపరి విచారణ కోసం పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఏసీపీ ఎం. రమేష్ మాట్లాడుతూ గంజాయి, ఇతర మాదకద్రవ్యాల వినియోగం, నిల్వ, సరఫరా, అక్రమ రవాణా, విక్రయం వంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్ష ఉండదని హెచ్చరించారు. ఇలాంటి కార్యకలాపాల్లో ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా ప్రమేయం ఉన్న వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. స్క్రాప్ దొంగతనాలు, పారిశ్రామిక సంస్థలు, ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తుల చోరీలు, దొంగిలించిన స్క్రాప్ కొనుగోలు, నిల్వ, రవాణా, విక్రయాలపై ప్రత్యేక నిఘా ఉంచినట్లు తెలిపారు. శాంతిభద్రతలకు భంగం కలిగించే వ్యక్తుల విషయంలో రాజీపడే ప్రసక్తే లేదన్నారు. అలాగే మహిళల భద్రత, సైబర్ మోసాల నివారణ, సామాజిక మాధ్యమాల వినియోగంలో జాగ్రత్తలు, ట్రాఫిక్ నిబంధనలు, డయల్-100 సేవలు, గంజాయి నిర్మూలనపై ప్రజలకు అవగాహన కల్పించారు. నేరాల నివారణలో సీసీ కెమెరాల ప్రాధాన్యతను వివరించి ప్రతి కాలనీ, వ్యాపార సంస్థ, నివాస ప్రాంతంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్లు ఇంద్రసేనారెడ్డి, అఫ్జలోద్దీన్, ఎస్సైలు ప్రసాద్, మనోహర్, అనూష, లక్ష్మణ్‌తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన దుద్దిళ్ల శ్రీను బాబు

## దేవరంపల్లిలో కామిడి మల్లారెడ్డి మృతికి ప్రగాఢ సానుభూతి

**పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూలై 20:**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం దేవరంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు కామిడి శ్రీనివాస్ రెడ్డి తండ్రి కామిడి మల్లారెడ్డి మృతి చెందడంతో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు ఆదివారం వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి చిత్రపటానికి నివాళులర్పించిన దుద్దిళ్ల శ్రీను బాబు, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ క్లిష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని, పార్టీ తరపున అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ పరామర్శ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# 46 ఏళ్ల తర్వాత పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక

## ఉపాధ్యాయుడిని ఘనంగా సన్మానించిన పూర్వ విద్యార్థులు.. ఆర్థిక సాయం అందజేత

**పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూలై 20:**

పెద్దపల్లి జిల్లా కమాన్‌పూర్ మండలం జూలపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ఆదర్శనగర్‌లో ఉన్న సాన గార్డెన్‌లో కమాన్‌పూర్ జిల్లా పరిషత్ పాఠశాల 1979--80 విద్యా సంవత్సరానికి చెందిన పదో తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా జరిగింది. 46 సంవత్సరాల తర్వాత ఒకేచోట కలుసుకున్న పూర్వ విద్యార్థులు ఆనాటి మధుర జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ ఆనందంగా గడిపారు. తమకు సామాన్య శాస్త్రం బోధించిన ఉపాధ్యాయుడు దన్నమనేని రాజేశ్వరరావును మెమెంటో అందజేసి ఘనంగా సన్మానించి పాదాభివందనం చేశారు. ఈ సందర్భంగా సమ్మేళనం విజయవంతానికి కృషి చేసిన జబ్బార్ ఖాన్‌కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కుటుంబ సభ్యులతో కలిసి మరింత వైభవంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించుకోవాలని నిర్ణయించారు. అలాగే తోటి పూర్వ విద్యార్థులకు ఏ ఆపద వచ్చినా అందరం కలిసి అండగా నిలవాలని సంకల్పించారు. ఈ సందర్భంగా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఓ పూర్వ విద్యార్థికి రూ. 5,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అనంతరం ఆటపాటలు, ఆత్మీయ సంభాషణలతో కార్యక్రమాన్ని ఉత్సాహంగా




నిర్వహించారు. కార్యక్రమానికి లయన్స్ క్లబ్ చైర్మన్ సాన రామకృష్ణారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో బి. రాజశేఖర్, కొలిపాక మల్లయ్య, కే. ఉపేందర్, కే. రాజమల్లు, దెబ్బేట రాములు, లయశెట్టి రాజాలింగయ్య, దెబ్బేట నారాయణ, ఎం. వెంకటరెడ్డి, డి. రవీందర్, గుమ్మడి భూమయ్య, ఎలపోయిన రాములు, ముస్త్యాల రమేష్, టి. సత్యనారాయణ, గుండ వెంకటరమణ, మెట్టు గోపాలకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 108 అంబులెన్స్ సేవలను బలోపేతం చేయాలి

## సింగరేణి అంబులెన్స్ సేవలను ప్రజలకు అందుబాటులోకి తేవాలని బీజేపీ డిమాండ్

**పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూలై 20:**

రాష్ట్రంలో 108 అంబులెన్స్ సేవలు పూర్తిస్థాయిలో అందక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, సమయానికి వైద్యం అందక విలువైన ప్రాణాలు కోల్పోతున్నారని బీజేపీ మండల అధ్యక్షుడు కొండు లక్ష్మణ్ ఆరోపించారు. సోమవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న 108 అంబులెన్స్ వాహనాలు శిథిలావస్థకు చేరుకున్నాయని, కొత్త వాహనాల కొనుగోలుపై ప్రభుత్వం దృష్టి సారించడం లేదని విమర్శించారు. సింగరేణి సంస్థ స్థానిక ప్రజల భూములు, శ్రమను వినియోగించుకుంటున్నప్పటికీ వారి ప్రాణాల రక్షణ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని అన్నారు. సింగరేణి అంబులెన్స్‌లు ఖాళీగా ఉన్నప్పటికీ ప్రాణాపాయ స్థితిలో ఉన్న సాధారణ ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం లేదని ఆరోపించారు. గత ఆరు నెలలుగా సెంటినరీ కాలనీ సింగరేణి డిస్పెన్సరీ పరిసర ప్రాంతాల్లో జరిగిన రోడ్డు ప్రమాదాల్లో పలువురు ప్రాణాలు కోల్పోయారని పేర్కొన్నారు. సింగరేణి సీఎస్ఆర్ నిధులను క్రీడలు లేదా ఇతర ప్రాంతాల అభివృద్ధి కోసం కాకుండా, సింగరేణి ప్రభావిత ప్రాంత ప్రజల సంక్షేమం, అత్యవసర వైద్య సేవల మెరుగుదలకు వినియోగించాలని డిమాండ్ చేశారు. సింగరేణి యాజమాన్యం వెంటనే అంబులెన్స్ సేవలను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడంతో పాటు ప్రధాన కూడళ్లలో అత్యవసర హెల్ప్‌లైన్ నంబర్లను ఏర్పాటు చేయాలని కోరారు. 108 సేవలను బలోపేతం చేయడంతో పాటు ఈ అంశాన్ని వైద్యారోగ్య శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు తీసుకోవాలని స్థానిక మంత్రిని కోరారు. లేనిపక్షంలో బీజేపీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని కొండు లక్ష్మణ్ హెచ్చరించారు.



# కొమురం భీమ్ జిల్లా కళాకారుల సంఘం అధ్యక్షులకు ఘన సన్మానం

**ఆసిఫాబాద్, జిల్లా ప్రతి నిధి, జూలై 20:**

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షులను గుండి గ్రామ కళాకారుల బృందం ఘనంగా సన్మానించింది. గ్రామంలో నిర్వహించిన ఓ ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన మోర్లే నాగయ్యను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. అదేవిధంగా, గుండి గ్రామం భజన బృందం ఉపాధ్యక్షులుగా నియమితులైన సెండే రఘునాథ్, భజన బృందం ప్రధాన కార్యదర్శి డోకే సంతోష్‌లను కూడా ఈ సందర్భంగా శాలువాలు కప్పి ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సన్మాన కార్యక్రమ నిర్వాహకులు దాన్



పల్లి శ్యాంరావు, భట్టుపల్లి భగవంతు మాట్లాడుతూ.. కళాకారుల సంక్షేమానికి, స్థానిక భజన బృందాల అభివృద్ధికి నూతన కమిటీ మరింత కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వడాయి కాశీనాథ్, బట్టుపల్లి దక్షణమూర్తి, బట్టుపల్లి అంజయ్య, సెండే ముండు, డోకే శంకర్, డోకే దుగ్గు, వడాయి మొండు, డోకే పెంటు, బొట్టుపల్లి మనోహర్, మోర్లే గను, తుమోజి వేణు, మసదే నారాయణ, జాడి ఆనంద్ రావు, చిన్నారి ప్రణవితో పాటు భజన మండలి భక్తులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

Printed, Published and Owned by LINGAM RAJAIAH, and Printed at Vijaya Lakshmi Printing Press , H.No.12-180, Gouthaminagar,Mancheria, Mancherial Telangana-504208, and Published at H.No.12-180, Gouthami-nagar,Mancheria,Mancherial Telangana-504208. Editor: LINGAM RAJAIAH. PRGI. No. TGTEL/25/A5314, lingamrajaiahmncl@gmail.com,8121319896.